


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 20 జూలై 2025 | 14 పేజీలు


# అన్యాక్రాంతమవుతున్న అటవీ అతిథి గృహాలు





- కొన్ని శిథిలావస్థలో..మరికొన్ని అన్యాక్రాంతంలో
- కోట్ల విలువ చేసే భూములు అన్యాక్రాంతం.?
- ప్రభుత్వం,అధికారులు స్పందిస్తేనే పదిలం.
- కళ తప్పిన భవనాలను కాపాడేదెవరు..?
- ప్రజా ప్రయోజనాలకు వాడతారా లేక,పునః ప్రారంభం చేస్తారా అంటూ గ్రామస్తుల డిమాండ్

సూర్య,రాయికల్ వాసరి రవి

అడవుల సంరక్షణ ధ్యేయంగా,అధికారులకు నివాసాలుగా గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు అటవీ అధికారుల కోసం నిర్మించిన అటవీ అతిథి గృహాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు జగిత్యాలలోని చాలా అటవీ శాఖ రేంజ్ పరిధిలోని అటవీ అతిథి గృహాలు కొన్ని శిథిలావస్థలో కూలి పోవడానికి సిద్ధంగా ఉండగా మరికొన్ని గృహాలు అక్రమార్కుల చేతుల్లో అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలున్నాయి. అటవీ శాఖకు సంబంధించిన కార్యాలయ భవనాలు. సాధారణంగా అటవీ ప్రాంతాలలో లేదా అటవీ శాఖ కార్యాలయాలకు సమీపంలో ఉంటాయి. 2లో

## రాజన్న ఆలయంలో ఉద్యోగుల బదిలీలు?

- కీలక విభాగాల్లో మార్పులు చోటు చేసుకున్నాయని జోరుగా చర్చ
- మార్పులు రాజకీయ ప్రభావమా?.. సాధారణ చర్యలా అనే సందేహాలు ..!
- ఇంకా వెలువడని అధికారిక ప్రకటన

సూర్య, వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉద్యోగుల అంతర్గత బదిలీలు అయ్యాయని జోరుగా చర్చ నడుస్తుంది. ఆలయంలో పనిచేస్తున్న 18 మంది ఉద్యోగులకు ఇటీవల విభిన్న శాఖల్లో బదిలీలు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. భద్రతా సిబ్బంది, టికెట్ కౌంటర్, క్యాషియర్ సహా పలు కీలక విభాగాల్లో ఈ మార్పులు చోటు చేసుకున్నాయని (మిగతా 2లో)



## ప్రజా పాలనలో ప్రజలకు లబ్ది

- రాష్ట్ర రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- సైదాపూర్‌లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పరంపర
- పలు చెక్కుల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ 2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



## సంకల్పం, ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందుకు సాగాలి

- ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి
- కరీంనగర్ జిల్లా మహిళా శక్తికి నిదర్శనం కావాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి 2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి






# అన్యాక్రాంతమవుతున్న అటవీ అతిథి గృహాలు

**సూర్య రాయికల్**

ఇక్కడ అటవీ బీట్ ఆఫీసర్,ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తు,అటవీ సంరక్షణ,నిర్వహణ పనులు చేస్తారు.కాగా జగిత్యాల జిల్లాలోని రాయికల్,మల్లాపూర్, సారంగాపూర్, బీర్పూర్,మేడిపల్లి,కోరుట్ల,మెట్పల్లి తదితర మండలాల్లో వివిధ అటవీ రేంజ్ పరిధిలోని బీట్ కు సంబంధించిన గ్రామాల్లోని అటవీ అతిథి గృహాలు శిథిలావస్థలో చేరిపోగా మరికొన్ని అన్యాకాంతం అయినట్లు వన సంరక్షణ సమితి సభ్యులు పేర్కొన్నారు.

**- నాడు సంరక్షణ కేంద్రాలు..**

**నేడు శిథిలావస్థ భవనాలు**

అడవులలో చెట్లు, జంతువుల సంరక్షణ,అక్రమ కలప రవాణా అరికట్టడం,అటవీ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలకు నిలయంగా అడవుల సంరక్షణ కేంద్రాలుగా విలసిల్లిన అటవీ అతిథి గృహాలు, ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడం, అధికారుల అశ్రద్ధ వల్ల నేడు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. మరికొన్ని గ్రామాలలో అధికారుల ఉదాసీన వైఖరి వల్ల అక్రమార్కుల చేతుల్లోకి అటవీ అతిథి గృహాల భూములు చేరి,కోట్ల విలువలు చేసే భూములు అన్యాక్రాంతమైనట్లు అటవీ సంరక్షణ సభ్యులు ఆరోపిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని రాయికల్ రేంజ్ పరిధిలో ఐదు సెక్షన్ల క్రింద 15 బీట్ పరిధిలో వివిధ అటవీ గ్రామాలు కలవు.కాగా ఇట్టి రేంజ్ పరిధిలోని మల్లాపూర్ కేంద్రంలో గల



అతిథి గృహం ఒకటి మాత్రమే నివాసయోగ్యానికి అనుకూలంగా ఉందని, రేంజ్ పరిధిలోని తాట్లవాయి,భూపతిపూర్, వివిరావుపేట్ గొర్రెపల్లి గ్రామాల్లో గల అటవీ అతిథి గృహాలు పూర్తిగా శిథిలావస్థలో,కూలడనికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.కానీ ఇంకా చాలా అటవీ గ్రామాల్లో అడవుల సంరక్షణ కోసం చేపట్టిన నివాస గృహాలు అన్యాక్రాంతం అయినట్లు ఆయా గ్రామాల వన సంరక్షణ సమితి సభ్యులు పేర్కొన్నారు.గతం లో నిర్మించిన రాయికల్ మండలం లోని ఒడ్డెలింగాపూర్, బోర్నపల్లి తదితర అటవీ గృహాలు రహదారుల వెంబడి ఉండడం లక్షల విలువ చేయడంతో అక్రమార్కుల కన్ను ఇట్టి స్థలాలపై పడి,చాలా అటవీ భూములు అన్యాక్రాంతమైనట్లు సమాచారం.

**- ప్రభుత్వం,ఉన్నత అధికారులు స్పందిస్తేనే భూముల సంరక్షణ**

అటవీ అతిథి గృహాల భూములపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టి సారించి పూర్తిస్థాయిలో విచారణ చేపడితే అటవీ భూములను సంరక్షించవచ్చని వన సంరక్షణ సమితి సభ్యులు, ఆయా గ్రామాల అఖిలపక్ష నాయకులు పేర్కొంటున్నారు.కోట్లు విలువ చేసే భూములు గత కొన్నేళ్ల నుండి నిరుపయోగంగా అటు అటవీ శాఖకు ఉపయోగపడక,ఇటు ప్రజాప్రయోజనాల కు ఉపయోగపడక అన్యాక్రాంతం అవుతున్నాయని, ప్రభుత్వం,ఉన్నతాధికారులు స్పందించి ఇట్టి భూములపై సర్వే నిర్వహించి భూములను అటవీ శాఖ పరిధికి తీసుకురావాలని వన సంరక్షణ సమితి సభ్యులు కోరుతున్నారు.లేనిపక్షంలో ప్రజా ప్రయోజనాల సౌకర్యార్థం అట్టి భూములను ఆయా గ్రామాలకు కేటాయించాలని ఆయా గ్రామాల నాయకులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి అటవీ అతి గృహాల భూములపై సర్వే నిర్వహించి అటవీ భూములను సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అతిథి గృహాల అభివృద్ధి కోసం విజ్ఞప్తి చేశాం**

**- రాయికల్ రేంజ్ అటవీ శాఖ అధికారి భూమేష్.**

రాయికల్ రేంజ్ పరిధిలోని వివిధ బీట్ పరిధిలో గల గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న అతిథి గృహాలను, భూములను సంరక్షించాలని కోరుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి,వివరాలు సమర్పించి నట్లు అటవీ రేంజ్ అధికారి భూమేష్ తెలిపారు.ఉన్నతాధికారులు ఆదేశిస్తే భూముల సర్వే నిర్వహించి,ఆస్తులను కాపాడేందుకు చర్యలు తీసుకుంటాము అని ఆయన తెలిపారు.

# సంకల్పం, ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందుకు సాగాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వం మహిళల కోసం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతూ ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో కళాభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆ దిశగా మహిళలకు ఉపాధి మార్గం చూపడంలో జిల్లా ముందు వరుసలో నిలుస్తోందని తెలిపారు. గతంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 42 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండగా గత యాసంగిలో 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విషయాన్ని గుర్తు చేశారు. 342 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనను గ్రూపు సభ్యులకు అప్పగించి తద్వారా వారు కోటి యాభై లక్షల రూపాయల ఆదాయం పొందేలా చేశామని వివరించారు. మహిళా శక్తి క్యాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. త్వరలో పెట్రోల్ బంక్, సోలార్ విద్యుత్ వంటి వ్యాపారాలు మహిళలకు అప్పగిస్తామని అన్నారు. ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కట్టుబడి ఉందని, రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎక్కువమంది మహిళలే లబ్ధి పొందాలని వివరించారు. సుమారు 78 వేల కొత్త రేషన్ కార్డులు జిల్లాలో మంజూరు చేస్తున్నామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడంలోనూ, లోన్ రికవరీ లోను జిల్లా ముందంజలో ఉందని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్ లో చేరాలని, పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని కోరారు. మహిళల కోసం జిల్లాలో ప్రవేశపెట్టిన శుక్రవారం సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని అన్నారు.గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, తద్వారా కుటుంబం అభివృద్ధి చెందాలనేది ఈ ప్రభుత్వ సంకల్పంగా చెప్పారు. అందుచేతనే మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ పవర్, ప్లాంట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకువచ్చిందని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధికి




మహిళలు కీలకంగా వ్యవహరించనున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తూ దేశం గర్వించేలా ఎదగాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఒక్క కరీంనగర్ అర్బన్ లోనే సుమారు 40 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు అందజేశామని అన్నారు. అందరూ ఒకే రకమైన యూనిట్లు కాకుండా ప్రజా అవసరాలను బట్టి రకరకాల వ్యాపారాలను ప్రారంభించి తద్వారా అభివృద్ధి సాధించాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నుండి శానిటేషన్ వర్కర్లకు కావలసిన యూనిఫామ్ కుట్టిచ్చే బాధ్యతలు కూడా స్వయం సహాయ సంఘాలకు ఇస్తున్నామని అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు, లోన్ బీమా, ఆర్టీసీ అద్దె బస్సుల నుండి వచ్చిన ఆదాయం, యూనిఫామ్ కుట్టు చార్జీలు సంబంధించిన చెక్కులను అందజేశారు. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ లాభాలు గడిచిన 12 మంది సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వేణుమాధవ్, డి ఆర్ డి ఓ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా సయ్యద్ అహ్మద్ హుస్సేన్ నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్‌కు చెందిన సీనియర్ నాయకుడు సయ్యద్ అహ్మద్ హుస్సేన్‌ను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. నియామక ఉత్తర్వులను డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జూలై 18న అందజేశారు. 35 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన ఆయన 2022లో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయనకు పదవి లభించింది. ఈ సందర్భంగా నేతలు, పార్టీ సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు.



## రాజన్న ఆలయంలో ఉద్యోగుల బదిలీలు?

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఈ మార్పులపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినా ఉద్యోగుల్లో చర్చలు, ఊహాగానాలు మోతెక్కుతున్నాయి. ప్రభుత్వ పరిపాలన ప్రక్రియలో భాగంగా ఈ బదిలీలు జరిగాయన్న అధికార వర్గాల వాదన ఉన్నా.. వాస్తవంగా ఇది అంతర్గత రాజకీయాల ఫలితమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, రికార్డ్ అసిస్టెంట్‌లు వంటి అనుభవజ్ఞుల పోస్టింగ్‌లు కూడా ఈ బదిలీల్లో భాగమయ్యాయని సమాచారం.

**అనుమానాలు - అసంతృప్తి**

బదిలీలు కొన్ని కేసుల్లో "ప్రత్యేక ఆశీర్వాదం"తో జరిగాయని, మరికొన్ని "టార్గెట్ బదిలీలు" అన్న చర్చ ఉద్యోగుల మధ్య కొనసాగుతోంది. కొంతమంది అనుకూలమైన శాఖల్లోకి చేరగా, మరికొందరిని ముఖ్య కేంద్రాలకు దూరంగా పంపినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, బాధితుల్లో అసంతృప్తి నెలకొన్నదని వర్గాలు చెబుతున్నాయి. అంతర్గత రాజకీయాల ప్రభావంతోనే ఈ మార్పులు జరిగాయా? లేకపోతే సాధారణ పరిపాలనా చర్యలేనా? అనే సందేహాలు ఈ పరిణామాలపై మరింత స్పష్టత కోసం ఎదురుచూస్తున్నాయి. మరిన్ని వివరాలు అధికార ప్రకటన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.



## ప్రజా పాలనలో ప్రజలకు లబ్ధి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజా పాలనలో ప్రజలకు అనేక రకాలుగా ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్నారని రాష్ట్ర రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల క్రమంలో రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, స్టీల్ బ్యాంక్ కిట్లు, గీత కార్మికులకు రక్షణ కవచాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలనలో 1301 రేషన్ కార్డులు మంజూరు చేశామని, వందలాది కుటుంబాలను లబ్ధి పొందేలా చేశామని తెలిపారు. అలాగే, 16 లక్షల విలువైన 45 %జీవ=భీ% చెక్కులు, 18 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించామని వెల్లడించారు.మహిళా సంఘాల సాధికారత కోసం వడ్డీలేని రుణాలు, స్టీల్ బ్యాంక్ కిట్లు అందజేశామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రహిత గ్రామాలవైపు గ్రామాలు అడుగులు వేయాలన్నారు. ఆయిల్ ఫాం, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటల ద్వారా వ్యవసాయం లాభదాయకంగా మారుస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ తానజీ, మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్, పలువురు అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## సురభి పాఠశాలలో బోనాల సంబరాలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం సురభి కాన్వెంట్ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులంతా సంప్రదాయ వస్త్రధారణతో పాఠశాల కు హాజరై. అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటం, తెలంగాణ జానపద నృత్యాలు, పాటలతో కార్యక్రమం చాలా రంజుగా విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తు చేస్తూ అందరిని ఆకట్టుకున్నాయి.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం, డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com



# పేద ప్రజల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- రుద్రంగిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**

**సూర్య రుద్రంగి**

పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో 88 మంది లబ్ధిదారులకు అధికారులు, నాయకులతో కలిసి నూతన రేషన్ కార్డులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డుగా మారిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డుతో ప్రస్తుతం 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందన్నారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని, దీంతో రేషన్ కార్డులకు ప్రాముఖ్యత పెరిగిందన్నారు. మండల కేంద్రంలో 88 మంది



లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు, 1347 మంది లబ్ధిదారులను పాత రేషన్ కార్డులలో కొత్త వారి పేరు చేర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రుణ మాఫీ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడం జరుగుతుందన్నారు. రుద్రంగి మండల కేంద్రంతో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, ఏటీసీ సెంటర్, కోటి 50 లక్షలలో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి మీయొక్క ఆశీర్వాదాలు అందజేయాలని కోరారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం తగదన్నారు. ప్రతిపక్ష పార్టీలు మంచి సలహాలిస్తే స్వాగతిస్తామని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేపడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, తహసిల్దార్ పుష్పలత, సివిల్ సప్లై డిఎం రజిత, ఏసిఎస్ఓ శ్రీలత ఎంపీడీఓ నటరాజ్, డిప్యూటీ తహసిల్దార్ మనోహర్ మాజీ జెడ్పీటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బైరి గంగ మల్లయ్య, మాడిశెట్టి అభిలాష్, లింగంలతో పాటు లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- గత పాలకులు మోత్కరావుపేట చందుర్తి రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తేలేకపోయారు**

**- ఛందుర్తి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**

**సూర్య చందుర్తి**

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలోని పెరిక కళ్యాణ మండపంలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డుగా మారిందన్నారు. చందూర్తి మండలంలో 254 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని,1995 మంది పేర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందని వీటి ద్వారా దాదాపు 2249 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్కా పథకాన్ని రద్దు చేయకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి



బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. దేశంలోనే పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్మే ప్రారంభం చేసిందని అన్నారు. గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి పేద ప్రజలను నిలువునా కెసిఆర్ మోసం చేశాడని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం-2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీ బిల్లు అసెంబ్లీలో అమలు చేసే సందర్భంలో అందులో విప్ భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**- త్వరలోనే చందుర్తి మోత్కూరురావు పేట రోడ్డు పనులు ప్రారంభం**

త్వరలోనే మేడిపల్లి చందుర్తి మండలాల ప్రజల కోరిక చందుర్తి మోత్కూరురావు పేట రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో కనీసం రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తీసుకరలేకపోయారని అన్నారు. కానీ తను గెలిచిన 11 నెలలోపే అటవీ అనుమతులు తీసుకురావడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది తెలిపారు.

## పాఠశాలలో ప్రవేశపెట్టిన 'యూ-సిట్టింగ్' విధానం...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి తండా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన ను మరింత సమర్థవంతంగా, ఆకర్ష ణీయంగా మార్చేందుకు వినూత్న ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గర్జనపల్లి తండా ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ ఎం తిరుపతి జాదవ్ కేరళ రాష్ట్రంలో విజయవంతంగా అమలులో ఉన్న 'యూ-సిట్టింగ్' విధానాన్ని తన పాఠశాలలో ప్రవేశ పెట్టారు. ఆంగ్ల అక్షరం 'యూ' ఆకారంలో అమర్చి, విద్యార్థులను ఆ బల్లలపై కూర్చోబెట్టి పాఠాలు బోధించారు.



## చందుర్తి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పిఎంశ్రీ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతరాజుల వేషధారణలో చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం అనే పురాతన సాంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయడానికి ఇలాంటి ఉత్సవాలు జరపడం ఎంతో అవసరం అని అన్నారు. ఆషాడ మాసంలో జరిగే బోనాల ఉత్సవాల ప్రత్యేకతను విద్యార్థులు నాట్య ప్రదర్శనలో చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు భూజ్యోతి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మొక్కల కార్యక్రమాన్ని 13వ వార్డులో మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సిరిగిరి రాము,ఆర్పి రమ్య,ఆడపు భాగ్య,వార్డు మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

## వీర్నపల్లి ఆదర్శ పాఠశాలలో ఘనంగా గోరింటాకు పండుగ నిర్వహణ

**సూర్య వీర్నపల్లి02**



వీర్నపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాలలో గోరింటాకు పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. అశోక్ మాట్లాడుతూ, మాసంలో వచ్చే సీజనల్ వ్యాధులను తట్టుకోడానికీ, శారీరక తత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి గోరింటాకు ఉపయోగపడుతుంది. ఇది శాస్త్రీయంగా ఆధారితమైన సంప్రదాయ పద్ధతి"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు అనూష, పావని, స్వాతి, నాగరాణి, అలేఖ్య, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో పోచమ్మ బోనాల సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. బోనాల సంబరాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణ రెడ్డి, కరీంనగర్ జోనల్ ఏజిఎం అన్నమనేని చైతన్య రావు, ఆర్ఐ చీటీ సత్యం రావులు హాజరైనారు. తెలంగాణ సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శనివారం రోజున ఏర్పాటు చేసిన బోనాల కార్యక్రమం ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో విద్యార్థుల బోనాలు,పోత రాజుల విన్యాసాలు,విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల తో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం. శాంతి కిరణ్,ఏవో పి. రాజేశం, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల




# దంతాల ఆరోగ్యమే శారీరక ఆరోగ్యం

**-స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ - విద్యార్థులకు దంతాల సంరక్షణ పై అవగాహన**

**సూర్య జగిత్యాల:**

విద్యార్థులు దంతాల ఆరోగ్యాన్ని సంరక్షించుకొని శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ,ఎల్ జి రాం హెల్త్ కేర్ & వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఎల్ రమణ అన్నారు. శనివారం ఎమ్మెల్సీ ఎల్ రమణ సౌజన్యంతో జగిత్యాల మండలంలోని కండ్లపల్లి మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు దంతాల సంరక్షణపై అవగాహన సదస్సు కార్యక్రమం సొసైటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ రమణ మాట్లాడుతూ ఎల్ జి రామ్ హెల్త్ కేర్ సొసైటీ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామనీ, పల్లె, పట్టణ నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని నేపథ్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా పిల్లలకు, విద్యార్థులకు ఆరోగ్యం పైన దృష్టి





పెంచుకోవాలని సదుద్దేశంతో ఆరోగ్యవంతమైన దంతాలు మీద అవగాహనపై దంత వైద్య నిపుణులతో అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఉపాధ్యాయులు విద్యను ఏ విధంగా అందిస్తారో అలాగే వైద్యులు మన ఆరోగ్య జీవన శైలిని జీవన విధాన్ని మార్చుకునేది కూడా వైద్యులు తెలియజేస్తారన్నారు.మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి దంతాలు, కండ్లు అని వాటిని సున్నితంగా జాగ్రత్తగా పరిరక్షించుకుంటూ ఆరోగ్యంగా ఉండే విధంగా పాటించాలనీ సూచించారు.విద్యార్థులు ఉదయం లేవగానే చక్కగా బ్రష్ చేసుకుని పద్ధతిగా దంతాలను శుభ్రపరచుకోవాలని దంతాలు సరైన పద్ధతిలో శుభ్రపరచుకోకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురైతాయని వాటిపై అవగాహన కార్యక్రమం డెంటల్ డాక్టర్ తో నిర్వహించడం, 800మంది విద్యార్థిని విద్యార్థుల కు టూత్ బ్రష్, పేస్టు, టంగ్ క్లీనర్ అందించి పండ్ల పంపిణీ చేశారు. డాక్టర్ల బృందం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసుకొని పిల్లలందరికీ దంతాల సమస్యల గురించి స్క్రీనింగ్ చేస్తూ వాటికనుగుణంగా మెడిసిన్ ఉచితంగా అందించడం జరిగింది. పిల్లలందరూ దంత సమస్యలు రాకుండా దంతాలు ఏ విధంగా కాపాడుకోవాలని డాక్టర్లు డాక్టర్లు వివరంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి రాము, మండల విద్యాధికారి గాయత్రి, సివిల్ హాస్పిటల్ ఆర్ ఎం ఓ సుమన్ మోహన్ రావు, శ్రీపతి , సెక్ర్టోరియల్ అధికారి రాజేశ్, ప్రిన్సిపల్ సరితదేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ ఉపాధ్యాయు ల బృందం , వైద్యుల బృందం డాక్టర్ యస్. కల్యాణ్ కుమార్, డాక్టర్ టి.అమిత రెడ్డి, డా.ఎల్ .వైజయంతి, డా.యన్.లావణ్య, డా.ఎల్ మణికంఠ,ఎల్ శ్రీనివాస్,ఎల్ కార్తికేయ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు, కండ్లపెల్లి మాజీ సర్పంచ్ చందా శేఖర్ రావు,వొళ్ళెం మల్లేశం, వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి కోరుకంటి రాము,కుడిక్యాల సర్వేశ్వర్, గంగిపెల్లి వేణు మాధవ్, కునమల్ల రాజం, గంగిపెల్లి శేఖర్ , పెండం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత



**సూర్య,రాయికల్**

భగవద్గీత విశ్వంలోనే అత్యంత అద్భుతమైన మనోవైజ్ఞానిక సైకలాజికల్ గ్రంథం అని, సర్వోన్నతమైన మానవ జీవన విధానమని రాయికల్ మండలం ఇటిక్యాల మాజీ ప్రజాప్రతినిధులు మరిపెల్లి నారాయణ గౌడ్, కాటిపెల్లి గంగారెడ్డి,సామల్ల లావణ్య వేణు,కొమ్ముల రాదఆదిరెడ్డి,చంద్రశేఖర్ లు అన్నారు. ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ,బలోపేతం కై ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని,గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం గ్రామస్థుల అందరి బాధ్యత అని అన్నారు.అనంతరం మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్ విద్యార్థులందరికి భగవద్గీత ప్రదానం చేశారు. భగవద్గీతను ఒక మత గ్రంథంగా చూడకూడదని,అది ప్రపంచంలోనే మహోన్నతమైన మానవ జీవన విలువలు నేర్పే పవిత్ర గ్రంథమని అన్నారు. భగవద్గీత ను ప్రతీ వ్యక్తి అన్వయించుకోవడం ద్వారా ఉత్తమ వ్యక్తిత్వం గల వ్యక్తులుగా తయారవుతారని అన్నారు.ప్రపంచంలో చాలా దేశాలు భగవద్గీతను ఆచరిస్తున్నాయని, ప్రభుత్వాలు కూడా పాఠశాలల్లో భగవద్గీత ను అమలు చేసే ఆలోచన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రుక్కు,పి.ఎం.పి డాక్టర్ లు మండలోజు శ్రీనివాస్, రఘునాథం, కనపర్తి శ్రీనివాస్,ఆర్.యు.పి.పి రాష్ట్ర సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఉపాధ్యాయులు ఎద్దండి రమేష్, జియావుద్దీన్, హన్మంతరావు, ముజాహిద్,శ్రీలత,నీరజ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్ స్థాయి శిక్షణ



**సూర్య,రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కార్పొరేట్ స్థాయిలో పోటీ పరీక్షలకు శిక్షణ కార్యక్ర మాలు నిర్వహించడం శుభ పరిణామం అని రాయికల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్ అన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంబీబీఎస్,ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, సిఏ వంటి ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం రూపొందించిన ఆన్లైన్ తరగతులను ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అనుభవమైన శిక్షకులచే శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్యతోపాటు,ఉన్నత చదువుల నిమిత్తం పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఆన్లైన్ తరగతులను నిర్వహించడం శుభ పరిణామం అని ఈ కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్రం ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు మెడిసిన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత సీటు ఇస్తామని పేర్కొనడం శుభ పరిణామం అని,అలాగే కళాశాలలు అభివృద్ధి పరిచే విధంగా నూతనహంగులతో సౌకర్యాలు కల్పించడం,నిధులు కేటాయి ంచడం వంటి కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి పాటు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం,శిక్షకులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో పోచమ్మ తల్లి, పోతరాజు, బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమనికి శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి , అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో మమేకమై ఆ దేవస్థాన అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2025 26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించుటకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యార్థి పథకం ద్వారా షెడ్యూల్ కులానికి చెందిన విద్యార్థులకు రూ 20 లక్షల స్కాలర్ షిప్ అందజేయనున్నట్టు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూఎస్ఏ యూకే ఆస్ట్రేలియా కెనడా సింగపూర్ జర్మనీ జపాన్ సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వవిద్యాయాలు విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలనుకునే ఎస్సి విద్యార్థులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచిం చారు. అర్హత గల విద్యార్థులు ఈ నెల 19 నుండి ఆగష్టు 31 వరకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ప్రజాస్వామ్యానికి విద్యార్థుల ప్రాథమిక అడుగులు

**- ప్రగతి పాఠశాలలో మాక్ ఎలక్షన్స్**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో శనివారం మాక్ ఎలక్షన్లు (ప్రత్యక్ష ఎన్నికలు) నిర్వహించారు.విద్యార్థులు అధ్యక్ష, ఉపాధ్యక్ష,స్పోర్ట్స్ కన్వీనర్ పదవుల కోసం పోటీ పడ్డారు.ఈ సందర్భంగా అభ్యర్థులు తమ అభిప్రాయాలు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల ప్రాంగణం ఎన్నికల హోరా హోరీని తలపించేలా మారింది.ఓటర్లు,ఏజెంట్లు, బ్యాలెట్ బాక్సులు,ఓటింగ్ బూత్‌లు – ప్రతీ అంశం వాస్తవ ఎన్నికలలా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ పర్యవేక్షించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కలిగించాలనీ, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయు తమైన నిర్ణయాలు తీసుకునే శక్తి ఈ తరహా కార్యక్రమాల ద్వారానే పెంపొందుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందము,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు...

## - సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని పాలితం, కాసులపల్లి , గోపయ్యపల్లె గ్రామాల్లో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి స్థానిక నాయకులతో ఎమ్మెల్యే ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలోనే ఇచ్చిన 10 హామీలను నెరవేర్చమని, ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు, అభివృద్ధి కార్యక్రమాల





నిర్మాణాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని, గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్‌ను అందించిన ఘనత మనదేనని పేర్కొ న్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నా మని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నీరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభు త్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు. గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొప్పుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి...

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో శనివారం విద్యార్థుల ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు, హెడ్ మాస్టర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 9వ తరగతి, 10వ విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం చదివి అర్థం చేసుకోవడం కేవలం 53 శాతం మాత్రమే చేయగలుగుతున్నారని, భాష అర్థం చేసుకోలేక పోతే మ్యాథ్స్, సైన్స్ వంటి పాఠ్యాంశాలు అర్థం చేసుకోలేరని, దీనిని హెడ్





మాస్టర్ లకు నోట్ చేసుకోవాలని, పిల్లలకు భాష పై కనీస పరిజ్ఞానం పెరిగే విధంగా విస్తృతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. 9వ తరగతి లో 31 శాతం విద్యార్థులకు మాత్రమే బేసిక్ మ్యాథ్స్ బాగా చేస్తున్నారని, రాష్ట్రంలో 40% ఉంటే మన దగ్గర ఇంకా తక్కువ ఉండడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గణిత ఉపాధ్యాయులతో హెడ్ మాస్టర్లు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని, మన దగ్గర ఉన్న విద్యార్థులకు వినూత్న పద్ధతులలో విద్యాబ్యాసం నేర్పించాలని, ఇదే ఫలితాలు కొనసాగితే ఉపాధ్యాయులు సెలవు పై వెళ్ల వచ్చుని కలెక్టర్ తెలిపారు. సైన్స్, సోషల్ సబ్జెక్టులలో కూడా మన దగ్గర 30% విద్యార్థులు మాత్రమే రాణిస్తున్నారని, ఇది చాలా ఆందోళనకరమైన అంశమని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ సంబంధించి ఉన్న పెండింగ్ ఇబ్బందులు వారం రోజులలో సెట్ చేసుకో వాలని, వారం రోజులలో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలోని హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులతో పాటు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్స్ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ సిలబస్ సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. స్టాఫ్ మీటింగ్‌లలో అకాడమిక్ చర్చలు జరగాలని, ప్రతి నెల 25న పాఠశాలలను ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి విద్యార్థులు ప్రగతి సిలబస్ అమలు బోధన అభ్యాస ప్రక్రియపై సమీక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల ఐచ్చిక సెలవుల జాబితాను విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపించాలని, హై స్కూల్ మానిటరింగ్ మరింత పెరగాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాన దేవుడా... కరుణించు...

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మహిళలు తడి బట్టలతో బొడ్రాయి, హనుమాన్ విగ్రహాలకు పాలు, నీటితో అభిషేకం చేశారు. వర్షాలు లేక పొలాలు సాగు కావడం లేదని, సాగైనా పొలాలు కూడా ఎండిపోతున్నాయని, ఇప్పటికైనా దయ చూపి వర్షాలు కురిపించాలని పూజలు చేశారు. ఓ వాన దేవుడా ఇకనైనా కరుణించవయ్య అంటూ గ్రామ ప్రజలు దేవుళ్ళని వేడుకున్నారు.



# జల దోపిడీపై విద్యార్థులకు అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భారత రాష్ట్ర సమితి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ జలదోపిడి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాల లో చదివే ఇంటర్ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ జల దోపిడీపై విద్యార్థులకు బిఆర్ఎస్వి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్రె దేవేందర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి బిఆర్ఎస్వి మాజీ రాజోజుల శివకుమార్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డిలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వానలు లేక రైతులు అల్లాడిపోతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కట్టే ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలేశ్వరం ప్రాజెక్టు నుండి 20 టీఎంసీల నీరును ఇస్తానని చీకటి ఒప్పందం చేసుకున్నాడని రాష్ట్రంలో సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే పక్క రాష్ట్రానికి నీళ్లు ఇస్తాననీ ఒప్పుకోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి 20 టీఎంసీల నీరును తెలంగాణ రాష్ట్రానికి అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిదానపురం దేవయ్య, కుకట్ల నవీన్ యాదవ్, ఓడ్నాల శ్రీనివాస్, దర్ముల రవి, దబ్బేట శ్రీకాంత్, చిలుముల రాజేష్, తాండ్ర అనిల్ తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా పర్సనల్ విభాగం డిప్యూటీ పర్సనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ, జైపూర్ ఎస్.టి.పి.పి. విజిలెన్స్ విభాగానికి బదిలీపై వెళ్తున్న గుర్రం శ్రీహరిని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు శనివారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకితభావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- 25న పెద్దపల్లికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగా రాక..
- పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



వికలాంగులకు, వృద్ధులకు ఆసరా పెన్షన్ దారులకు పెంచి ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, పెద్దపల్లి జిల్లా కో ఇంచార్జ్ ఏకు శంకర్ మాదిగలు అన్నారు. మండలం లోని కొత్తపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 25న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగబోయే వికలాంగులు ఆసరా పెన్షన్దారుల మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబాల నరేష్ మాదిగ, పెరుక సాగర్ మాదిగ, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు జోగు రాజయ్య మాదిగ, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె విజయ్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గౌరవాధ్యక్షులు పల్లె సదానందం మాదిగ, పెర్క సంతోష్, పెరిక ప్రవీణ్ మాదిగ, పల్లె లక్ష్మయ్య మాదిగ, పెరిక రామస్వామి, పేరుక య్యాకుబు, సదిరం తిరుపతి, రేణగుంట లక్ష్మయ్య, సింగారపు మల్లయ్య, పేరుక ఓదెమ్మ, సుగుణ, పెరుక చంద్రమ్మ, ఆరేపల్లి రూతమ్మ, వంగ మల్లయ్య, పేరుక సుశీల, ఫంగ శ్రీనివాస్, ప్రవీణ్, పేరుక అరవింద్, మల్లేశం, పేరుక ఇజ్రాయిల్, మనోహర్, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, కొత్తపల్లి గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

# దంత సంరక్షణతో సంపూర్ణ ఆరోగ్యం

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సంపూర్ణ ఆరోగ్యం కోసం దంత సంరక్షణకు ఆరోగ్య సూత్రాలని పాటించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ తెలిపారు. ఎల్ జి రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సౌజన్యంతో శనివారం జగిత్యాల రూరల్ మండలంలోని కండ్లపల్లి మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు దంతాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ ఎల్ జి రామ్ హెల్త్ కేర్ సొసైటీ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.నిరుపేదల కోసం ఉచిత వైద్యం అందించాలని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,దానికి అనుగుణం గా నేడు పిల్లలకు,విద్యార్థులకు ఆరోగ్యం పైన దృష్టి పెంచుకోవాలని సదుద్దేశంతో ఆరోగ్యవంతమైన దంతాలు మీద అవగాహనపై దంత వైద్య నిపుణులతో అవగాహన సదస్సు కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగిందని రమణ వెల్ల



డించారు.ఉపాధ్యాయులు విద్యను ఏ విధంగా అందిస్తారో అలాగే వైద్యులు కూడా మన ఆరోగ్య జీవన శైలిని జీవన విధాన్ని మార్చుకునేది కూడా వైద్యులు తెలియజేస్తారన్నారు. మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి దంతాలు, కళ్ల అని వాటిని సున్నితంగా జాగ్రత్తగా పరిరక్షించుకుంటూ ఆరోగ్యంగా ఉండే విధంగా పాటించాలన్నారు. విద్యార్థులు ఉదయం లేవగానే చక్కగా బ్రష్ చేసుకుని పద్ధతిగా దంతాలను శుభ్రపరచుకోవాలని దంతాలు సరైన పద్ధతిలో శుభ్రపరచుకోకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురైతాయని అన్నారు.వాటిపై అవగాహన కార్యక్రమం డెంటల్ డాక్టర్ తో నిర్వహించారు. 800మంది విద్యార్థిని విద్యార్థులకు టూత్ బ్రశ్, పేస్టు, టంగ్ క్లీనర్ లను పంపిణీ చేశారు.డాక్టర్లు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసుకొని పిల్లలందరికీ దంతాల సమస్యల గురించి స్క్రీనింగ్ చేస్తూ వాటికనుగుణంగా ఉచితంగా మందులు అందించారు. పిల్లలందరూ దంత సమస్యలు రాకుండా దంతాలు ఏ విధంగా కాపాడుకోవాలని డాక్టర్లు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాము, యం ఈ ఓ గాయత్రి, సివిల్ హాస్పిటల్ ఆర్ యం ఓ సుమన్ మోహన్ రావు, శ్రీపతి, సెక్రోటోరియల్ అధికారి రాజేశ్, ప్రిన్సిపల్ సరితదేవి,వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ ఉపాధ్యాయులు, డాక్టర్లు యస్.కల్యాణ్ కుమార్, టి.అమిత రెడ్డి ఎల్.వై జయంతి, యస్.లావణ్య, ఎల్ మణి కంఠ, ఎల్ శ్రీనివాస్, ఎల్ కార్తికేయ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీశ్, ప్రధాన కార్యదర్శి అయిల్నేని సాగర్ రావు, కండ్లపెల్లి మాజీ సర్పంచ్ చందా శేఖర్ రావు,వొళ్ళేం మల్లేశం, వొళ్ళాల గంగాధర్,దయ్యాల మల్లారెడ్డి కోరుకంటి రాము,కుడిక్యాల సర్వేశ్వర్,గంగిపెల్లి వేణు మాధవ్, కునమల్ల రాజం,గంగిపెల్లి శేకర్, పెందం గంగాధర్ పాల్గొన్నారు.

# వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంర క్షణ చట్టం కింద చర్యలు తీసుకో వాలని జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.రవికాంత్ విచారణలు నిర్వహించారు. గొల్లపల్లి మండలం వెంగళా పూర్ గ్రామానికి చెందిన సింగం లక్ష్మీ,అదే మండలంకు చెందిన నందిపల్లె గ్రామానికి చెందిన పుప్పాల రామవ్వ,జగిత్యాల పట్టణము లోని వంజరివా డకు చెందిన తుదుగేని శారద, మంచినీళ్ల బావివాడకు చెందిన రాయిల్ల మల్లయ్యల తదితర, వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను, కోడళ్లను,అల్లుళ్ళను, మనుమలను, మనుమరాళ్లను విచా రించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా



నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు, కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం, నియమావళి 2011, సెక్షన్ 24పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ, చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్. నెంబర్. 340/2024 తేదీ.29-7-2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్లలో కుమారులకు 6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవోలు విధించిన విషయాన్ని వివరిస్తూ హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు, కోడళ్లకు, కూతుర్లకు, మనుమలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.రవికాంత్ హెచ్చరించారు. ఈ విచారణ లో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ విభాగం సహాయ కురాలు పద్మజ తదితరులున్నారు.

## నిరుపేద విద్యార్థి ఐఐటి చదువులకు చేయూత ఇస్తున్న ఎస్పీఎఫ్ ట్రస్ట్

**సూర్య గంగాధర**

విద్యార్థి ఐఐటిలో చదువు కోవడానికి చేయూత ఇస్తున్న ఎస్పీఎఫ్ ట్రస్ట్ అండగా నిలుస్తోంది.గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలోని నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన బొల్లబత్తిని పద్మ, చంద్రమౌళి దంపతుల కుమారుడు బొల్లబత్తిని శుభచరణ్ ఉత్తమ ర్యాంకుతో ఐఐటి సీటు సాధించాడు. అర్థకంగా లేకపోవడంతో ఐఐటి ఉన్నత విద్యను అభ్యసించడానికి సహకారం అందించాలని అబ్బాయి తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాసంస్థల సంయుక్త సంచాలకులు శ్యాం ప్రసాద్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ (ఎస్పీఎఫ్ ట్రస్ట్) చైర్మన్ అయినటువంటి జీవి శ్యాంప్రసాద్ లాల్ ను సంప్రదించగా వారి మిత్ర బృందం అందరూ కలిసి బొల్లబత్తిని ఐ ఐ టి ఉన్నత విద్య చదువు నిమిత్తము 1 లక్ష ఇరవై నాలుగు వేల నాలుగు వందల పద్నాలుగు రూపా



యలను అందించారు. ఈ సందర్భంగా మంచి ర్యాంకుతో ఐఐటి సీటు సాధించిన అబ్బాయిని శాలువా ,బొకే తో సన్మానించి ఉన్నత విద్య మంచిగా అభ్యసించి, మంచి పేరు తెచ్చుకోవాలని శ్యాం ప్రసాద్ మిత్రబృందం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్యాం ప్రసాద్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ గోనె శ్రీనివాస్, హౌసింగ్ కార్పొ ంషన్ పిడి సోమ రాజేశ్వర్, జెట్టి సంపత్, చేరాల మల్లికార్జున్ దేవ్, మనోహర్, శరత్ చంద్ర, కృష్ణ గోపాల్ తదితర మిత్రబృందం పాల్గొన్నారు.

## గంగాధర ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ

**సూర్య గంగాధర**

గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు,ఉపాధ్యాయులు, బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.. బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లు, పోతారాజులు, విన్యాసాలు, పెద్దాపులులు, ఆటలు మధ్యన గంగాధర బ్లాక్ నుండి గంగాధర గ్రామంలో ని పోచమ్మతల్లి గుడి వద్దకు ర్యాలీగా వెళ్లి, నైవేద్యం వారికి సమర్పించి, సకల జనులకు మేలు కలగాలని సకాలంలో వర్షాలు పడాలని రైతులను పాడి పంటలను చల్లగా చూడాలని అమ్మ వారికి పూజలు చేసారు. ఈకార్యక్రమంలో ప్రధానఉపాధ్యాయురాలు పి.అనిత కుమారి, ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, వి.కవిత, పూర్ణిమ, ప్రతిభ, రేఖ, సంపత్ రెడ్డి,లక్ష్మన్, పి డి.బాబు శ్రీనువాస్ పాల్గొన్నారు.



## డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ

**సూర్య బీర్పూర్**



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తామని బీర్పూర్ ఎస్సై రాజు తెలిపారు. ఈ నెల 21న బీర్పూర్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి బెస్ట్ టీంను సర్కిల్ స్థాయికి పంపుతామని, తర్వాత బెస్ట్ టీంను జిల్లాస్థాయి టోర్నమెంట్‌కు పంపి అక్కడ జిల్లాస్థాయి పోటీలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు.మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రేషన్ కోసం 8712525013కి కాల్ చేయగలరన్నారు.

## చలో గన్ పార్క్ కార్యక్రమంను విజయవంతం చేయండి

**సూర్య జగిత్యాల అర్బన్**



కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరు తూ ఈనెల 22వ తేదీ మంగళవారం హైదరాబాదులోని అసెంబ్లీ దగ్గరలో ఉన్న గన్ పార్కకు ఉద్యమకారులందరూ కూడా తరలి రావాలని టియుఎఫ్ జగిత్యాల జిల్లా చైర్మెన్ జవ్వాజి శంకర్ పిలుపునిచ్చారు. జగిత్యాలలో శనివారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉద్యమకారుని గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ వేయాలి, 250 గజాల స్థలం ఇవ్వాలి. జారండ్ తరహాలో ప్రతి ఉద్యమకారునికి ప్రతి నెల 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి. ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డుతో పాటు ఉచిత బస్సు రైల్వే సౌకర్యాలు కల్పించాలి.పదివేల కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్, ప్రధాన కార్యదర్శి భారతపు లింగా రెడ్డి, వైస్ చైర్మన్ రాగుల రాజు, ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు, ఉపా ధ్యక్షులు జనగాం రాజిరెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ కొంద్ర ప్రేమ్ కుమార్, సంయుక్త కార్యదర్శి పరకాల వేణుగోపాల్,కార్యదర్శి బోగోజీ రాజేష్ ఖన్నా, నాయకురాలు

## విశ్వశాంతి పాఠశాలలో ఆషాడ మాస బోనాల మహోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్ట ణంలోని విశ్వ శాంతి ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసంలో భాగమైన "బోనాల పండుగ"ను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు పోతరాజు అవతారాలలో అలరించారు.అలాగే పెద్దపులి వేషధారణలతో పిల్లలందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ భోజనం అని అర్థం కలిగిన బోనం దేవికి సమర్పించే నైవేద్యం అని,మహిళలు వండిన అన్నంతో పాటు పాలు,పెరుగు,బెల్లం,కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలలో తమ తల పై పెట్టుకుని, డప్పు చప్పుళ్ల మధ్య, పోతరాజుల విన్యాసాల నడుమ ఊరేగింపుగా దేవి గుడికి వెళ్తారనీ అన్నారు. బోనాలను పసుపు కుంకుమ వేపాకులతో అలంకరణ చేసి బోనం అమ్మవారికి సమర్పిస్తారని ఆయన తెలిపారు.పండుగ సమయంలో దేవిని దర్శించుకుని తమ స్వంత కూతురు తమ ఇంటికి వచ్చిన భావనతో,భక్తి శ్రద్ధలతోనే గాక, ప్రేమానురాగాలతో బోనాలను ఆహార నైవేద్యంగా సమర్పి స్తారనీ ఆయన తెలిపారు. ఈ పండుగను గ్రామాల నుండి మొదలుకొని పట్టణాల వరకు అన్ని వర్గాల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యానేష్,ఉపాధ్యాయులు రంజిత్,మహేష్, రజిత, ఇందుజా, సంజన, స్రవంతి,శ్రీజ,మమత,మౌనిక ,కవిత,మంజుల,లావణ్య,నాగరాణి,నిహారిక తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థులు సమాజం పట్ల ఉదార స్వభావం అలవర్చుకోవాలి

## - కెఎంసి ప్రిన్సిపల్ డా. ఎస్ సంధ్య - కేఎంసీలో ఘనంగా 'బేసిక్ లైఫ్ సపోర్ట్ వర్క్ షాప్'

సూర్య, కరీంనగర్

సమాజంలోని ప్రతి వ్యక్తి ప్రాథమిక వైద్య విద్య అభ్యసించి తమ జీవితాలను పరిరక్షించుకుని ఆరోగ్యకర జీవన విధానానికి యత్నించాలని కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సంధ్య తెలిపారు. శనివారం ఉదయం వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాలలో 'సేవర్థ్ క్లబ్ ,అనస్తేషియా డిపార్ట్మెంట్ ఆధ్వ ర్యంలో 'బేసిక్ లైఫ్ సపోర్ట్ వర్క్ షాప్' ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మెడికల్ కళాశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక జీవన విధానానికి ఈ వర్క్ షాప్ ద్వారా ప్రతి విద్యార్థి సంపూర్ణ అవగాహన కల్పించుకొని వారి నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాలను వైద్య వృత్తి చేపట్టిన తర్వాత



సమాజం పట్ల ప్రతి ఒక్కరూ ఉదార స్వభావాన్ని కలిగి ఉంటూ చికిత్స అందించేందుకు కృషి చేయాలన్నారు. ఉరుకుల పరుగుల ఒత్తిడి జీవనంలో అనేకమంది శారీర రుగ్మతలకు గురవుతున్నారని ప్రాథమిక వైద్య అవగాహనతో జీవితాలను నిలబెట్టుకోవచ్చున్నారు. ప్రపంచం లోనే వైద్య వృత్తి ఎంత గొప్పదని ఈ కళాశాలలో ఎంతో గొప్ప వైద్యుల్ని తీర్చిదిద్దిందని ఆ స్ఫూర్తి తో వైద్య విద్యార్థులు భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అనిస్తేషియా డిపార్ట్మెంట్ డాక్టర్స్ సిపిఆర్ ట్రైనింగ్ చేసే విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీ డాక్టర్ కె.రామ్ కుమార్ రెడ్డి, కార్డియాలజిస్ట్ డా. శ్రీని వాస రమక, అనస్తీషియా హెచ్ఓడీ డా.జి. హనుమంతరావు, పీడియాట్రిషన్ డా. అలి మేలు, సేవర్థ్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రవుఫ్, ఉపాధ్యక్షులు జి.అనన్య, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సాయి సుధాంశ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎం.శ్రీనిధి,.లాస్య ప్రియ కార్యవర్గ సభ్యులు సిహెచ్.రామ కృష్ణారావు, ఐ.హేమాం గిని, వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన 15 మంది డాక్టర్లు, 350 మంది పైగా వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వర్క్ షాప్

సూర్య, హుజురాబాద్




హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరి పాఠ శాలలో శనివారం అమెరికన్ ఇండి యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈవై స్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఒక రోజు ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ లో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లం దకుంట మండలాల నుండి 10 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని వివిధ రకాల వ్యాపార లావాదేవీలను నిర్వహించి బ్యాంకింగ్ వ్యవస్థ, వ్యా పార రంగం, ఆర్థిక లావాదేవీలు, ఇన్సూరెన్స్, ఏటిఎం సర్వీసుల సేవలు, నగదు రహిత లావాదేవీలు తదితర అంశాలపైనా సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ కె. మహేందర్, హుజురాబాద్ మండల విద్యాధికారి బి. శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు బి. తిరుమల, అమెరికన్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ లంక మహేందర్, సంస్థ ప్రతినిధులు రాజుగురు హిరేమత్, దూరంగ్ బోసు మల్లిక్, లంక మహేందర్, క్లస్టర్ కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

సూర్య, కరీంనగర్

స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఆషాడ మాస భోనోత్సవాన్ని పార మిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో విధ్యార్థిని విధ్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని, పులివేశాలు, పోతురాజుల వేషాలు ధరించి దప్పు సప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబరాన్నంటింది. విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం మంత్ర ముగ్ధులను చేశాయి. ఇట్టి కార్యక్రమంలో విధ్యార్థులు చెప్పిన అమ్మవారి భవిష్యవాణి స్వయంగా అమ్మవారు పారమిత పాఠశాలకు వచ్చి ఆశీర్వదించిన ఆశీర్వచనాలు వీనుల విందుగా అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది. ఇట్టి కార్యక్రమంలో పారమిత విధ్యాసంస్థల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు రావు కార్యక్రమాన్ని



ఉద్దేశించి మాట్లాడుతూ విధ్యార్థిని విధ్యార్థులు మరియు విధ్యార్థుల మాతృమూర్తులు స్వయంగా బోనాలు ఎత్తుకుని, అమ్మవారికి బోనాలు సమ ర్పించడం, అమ్మవారి భవిష్యవాణి విధ్యార్థులు స్వయంగా వివరించే విధానం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థిని విధ్యార్థులు మన సంస్కృతిని నేర్చుకుని ముందుకు తీసుకు వెళ్ళే విధానం పట్ల ఆనందం వెల్లుబుచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు విధ్యార్థులకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, మిత్రులకు బోనాల పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పాఠశాల డైరెక్టర్లు టి.ఎస్.వి. రమణ, రాకేశ్, ప్రాచి, యు.వి.ఎం.ప్రసాద్, హన్మంతరావు అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని మంత్ర ముగ్దులను చేసాయి.ఇట్టి కార్యక్రమంలో పారమిత విధ్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు,వినోదరావు, ప్రధానో పాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమ న్వయకర్తలు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వల్భాపూర్‌లో బోనాల పండుగ

సూర్య, వీణవంక



ఎంపి యుపిఎస్ వల్భా పూర్ స్కూల్‌లో బోనాల పండుగను శనివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. పాఠశాల విద్యా ర్థులు, అంగన్ వాడి సెంట ర్ పిల్లలు పోతరాజు, ఎల్లమ్మ పాత్రలో నృత్యం చేసుకుంటూ చాలా ఆనం దంగా బోనాల పండుగను నిర్వహించుకోవడం జరిగింది. పాఠశాల విద్యా ర్థులు,ఉపాధ్యాయులు అలాగే అంగన్ వాడి సెంటర్-1,సెంటర్-2 పిల్ల లు, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వచ్చే విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో ఇదే సమ యంలో 50 మంది పిల్లలతో కళకళలాడుతూ బోనాల పండుగ జరుపుకో వాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజన్న, ఉపాధ్యాయులు జగన్ మోహన్ రెడ్డి, అరుణ దేవి, జ్యోతి, అంగన్ వాడి టీచర్లు వాణిశ్రీ, శ్యామల, ఆయాలు విజయ, సరోజన పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

సూర్య, గన్నేరువరం



గునుకుల కొండాపూర్‌లోని అనుబంధ గ్రామం మొత్కులపల్లిలో అనెగాల గోవిందు ఇటీవల అనారోగ్యంతో చనిపోయినందున అల్లూరి శ్రీనాథ్ రెడ్డి గారు వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి రవికుమార్ గౌడ్, బెజ్జంకి మార్కెట్ కమిటీ డైరెక్టర్ న్యాలపట్ల కనకయ్య గౌడ్,యూత్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి హరీష్, హన్మండ్ల నర్సయ్య,న్యాలపట్ల లక్ష్మణ్ గౌడ్, సత్తయ్య గౌడ్,సంపంగి కుమార్, సావుల ప్రసాద్, సిందె నర్సింగం, సావుల రజ్జి, అనెగాల శ్రీనివాస్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అద్వితలో ఘనంగా "బోనాల పండగ "

సూర్య, కరీంనగర్

స్థానిక భగత్ నగర్ లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం 'బోనాల పండుగ 'ఉత్స వాలు ఘనంగా జరిగాయి.పాఠ శాల ఆవరణలో డైరెక్టర్ "అనుదీప్ ' "మహంకాళి " అమ్మవారిని ప్రతిష్టించి జ్యోతి ప్రజ్వలాన చేసి కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అమ్మవారికి బోనాలు చేసి నైవేద్యం



సమర్పిం చారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్ర మంలో అమ్మవారి వేషాధారణ శివాసత్తులు పోతరాజు విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే బోనాల పండుగ విశిష్టతను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేతా మేడం వైస్ ప్రిన్సిపాల్ దివ్య, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.






# పదో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

సూర్య, వీణవంక

వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్‌లో ఉపాధి కల్పిం చాలని హిమ్మత్ నగర్ గ్రామస్థులు 10వ రోజుల నుండి రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు. కాగా తమ కొడుకులకు తమ పిల్లలకు ఉపాధి కల్పించాలని శనివారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తమ కుటుంబాలను తమ గ్రామాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన అధికారులు

సూర్య, కరీంనగర్



కరీంనగర్ జిల్లా కేంద్రంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులతో నిర్మిస్తు న్న నూతన గ్రంథా లయ భవనాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కలిసి సందర్శించారు. మున్సిపల్ డివిజనల్ ఇంజినీర్ లచ్చిరెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి సరిత, సిబ్బంది పాల్గొన్నారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని వారు అధికారులను ఆదేశించారు.

# మహిళలను అన్ని రంగాలలో బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమం

## - కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని, మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమం ఉద్దేశం అని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అన్నారు,మండలం లోని రాజారాంపల్లి గ్రామంలోస్థానిక ఎస్ ఆర్ కళ్యాణ మండపం లో ప్రభుత్వం తరపున నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ రాయితీ కింద 4 వేల 683 స్వశక్తి సంఘాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయల చెక్కులను,స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 40 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 32 లక్షల రూపాయల చెక్కులను,అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా 10 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసి, నూతనంగా మంజూరు అయిన 5ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి,అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు



చేస్తున్నదని,అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని,మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని,మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడం తో పాటు లోన్ బీమా,ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని,మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు,పాడి పశు వుల పెంపకం,ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసికు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తు న్నామని,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళ లకు అదనపు ఆదాయం లభిస్తుందని ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామని,మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని,మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని,మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని,అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ధర్మపురి నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయిం చడం జరిగిందనీ, 127 ప్రభుత్వ స్కూళ్ళలో మరమ్మతులు చేయించడం జరిగిందని,ధర్మపురి నియోజకవర్గం కు 5 కొత్త బస్సులు ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి, వెల్గటూర్, ధర్మారం కు మంజూరు అయినట్లు తెలిపారు. వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతా డి ఆర్ డి ఓ రఘువరన్ ఆర్డిఓ మధుసూదన్ సమంత అధికారులు మండల సమైక్య సభ్యులు ఏపీఎంలు మహిళలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారుమార్కెట్ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి,ఎంపీడీవో నరేష్ , ఎంపీ ఓ జక్కుల శ్రీనివాస్,ఎమ్మార్వో, ఎడ్ల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, గెల్లి శ్రీనివాస్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, సోమిశెట్టి రమేష్, రంగు తిరుపతి పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర సైబర్ నిందితుడు అరెస్ట్

**- వాట్సాప్ కి ఏపీకే ఫైల్స్ పంపుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడు.**

**- రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల నుండి మొబైల్ నంబర్స్,సిమ్ కార్డ్స్ సేకరణ**

**- నిందితుడి పై దేశవ్యాప్తంగా 60 ఫిర్యాదులు - 50 లక్షల మేర హార్థిక నేరానికి పాల్పడ్డ నిందితుడు**

**- ఒక కారు,ఆరు మొబైల్స్ స్వాధీనం - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బీ.గీతే**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

వాట్సాప్ ద్వారా క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ పేరుతో ఏపీకే లింకులు పంపి సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వెల్లడించారు.శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నిందితుని వివరాలు వెల్లడించారు.హైదరాబాద్ చింతల్ కు చెందిన మహమ్మద్ కలీం పాషా(32) అని నిందితుడు మరో ఇద్దరు స్నేహితులు అంకిత్,రసీద్ లతో కలిసి 50 లక్షల మేర సైబర్ నేరాలకు పాల్పడ్డాడని ఎస్పీ వివరించారు. ప్రధాన నిందితుడు కలీం పాషాను అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని ఆయన వెల్లడించారు. చెడు వ్యసనాలకు బానిసై,సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో నిందితులు ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఎస్పీ తెలిపారు.



నిందితుడైన కలీం పాషా పశ్చిమ బెంగాల్ కు చెందిన వ్యక్తి సహాయంతో ఆర్బిఎల్ క్రెడిట్ కార్డుకు అప్లై చేసుకున్న వ్యక్తుల వివరాలు సంపాదించి, వారికి వాట్సాప్ ద్వారా ఫోను హ్యాక్ చేసే ఏపీకే లింకులు పంపేవాడని ఎస్పి తెలిపారు. వాట్సాప్ ద్వారా మెసేజ్ అందుకున్న బాధితులు ఏపీకే లింకులు ఓపెన్ చేయగానే సంబంధిత వ్యక్తి ఫోన్ హ్యాక్ అయ్యేదని, దీంతో అతడి అకౌంట్ లోని డబ్బులను నేరగాళ్లు కాజేసేవారని ఎస్పీ వివరించారు. నిందితునికి రాపిడో కొరియర్ ద్వారా క్రెడిట్ కార్డు అప్లై చేసుకున్న వారి వివరాలతో పాటు కమిషన్ కూడా అందినట్టు గుర్తించామన్నారు. ఇతడి చేతిలో మోసానికి గురైన సిరిసిల్ల పట్టణానికి చెందిన సురేష్ కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా, సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్పీ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీసులు జిల్లా సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, గంగరెడ్డి, కిట్టు, మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ ఏర్పటు చేసి సాంకేతికత ఆధారంగా శనివారం హైదరాబాద్ లో నిందితుని పట్టుకోవడం జరిగిందని, పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుదన్నారు.అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, సైబర్ టీమ్ గంగరెడ్డి,కిట్టు, మహేష్,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సింగరేణిలో పలువురు అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. డిజిఎంలు బెల్లంపల్లి లో పనిచేస్తున్న నాయని ఉమాకాంత్ ను గోలేటి ఓసీపీకి, ఆర్జీ-1 డివిజన్ వీటీసీ లో పనిచేస్తున్న ఎన్.డేనీల్ కుమార్ ను ఆర్జీ-1 ఎస్వోటు జీఎంగా, బెల్లంపల్లి లో పనిచేస్తున్న బి.కృష్ణ ప్రసాద్ ను భూపాలపల్లి కి, డిజిఎంలు, అడిషనల్ మేనేజర్, ఎస్ఈ, డివైఎస్ఈ, తదితరులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పూర్తి చేయాలి.

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడ్డా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు కొనుగోలు చేయాలని, ముందుగానే స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకుంటే వాటి పోషక విలువలు తగ్గిపోతాయని, దీనిపై వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 10% లక్ష్యం కూడా పూర్తి చేయలేదని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ మహేష్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన సీపీ గౌస్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గుండెపోటుతో శుక్రవారం మరణించిన డీఎస్పీ మహేష్ అంత్యక్రియలు శనివారం కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ స్మశానవాటికలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొని, డీఎస్పీ మహేష్ పార్థివ దేహంపై పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, డీఎస్పీ మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. డీఎస్పీ మహేష్ సేవలను కొనియాడారు. కమిషనర్‌తో పాటు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, అడిషనల్ డీసీపీ ఏఆర్ భీం రావుతో పాటు కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది డీఎస్పీ మహేష్ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

# అయ్యా.. ఒక రేషన్ కార్డు ఇవ్వండి!

## - తహశీల్దార్ కార్యాలయం ముందు భిక్షాటనతో వినూత్న నిరసన

**సూర్య, వేములవాడ**



అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయిన ఓ నిరుపేద కుటుంబం చివరికి ప్లేట్లు పట్టుకొని తహసీల్దార్ కార్యాలయం ఎదుట భిక్షాటన చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.వేములవాడ పట్టణంలోని 17వ వార్డులో నివసించే తాళ్లపల్లి అక్షయ్-మమత దంపతులు %-% ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబం. అక్షయ్ స్థానికంగా డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మూడు నెలల క్రితమే రేషన్ కార్డు కోసం అప్లై చేసినా %-% ఇప్పటివరకు స్పందన లేకపోవడంతో కుటుంబం తీవ్ర అసహనానికి గురైంది. చివరికి ప్లేట్లు చేతబట్టి తహసీల్దార్ కార్యాలయం ముందు భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. విషయం మీడియా ద్వారా తెలియడంతో అధికారులు హుటాహుటిన స్పందించారు. అక్షయ్ దంపతులను కార్యాలయానికి పిలిపించి సమస్యపై వివరాలు తెలుసుకున్నారు. రేషన్ కార్డు రెండు మూడు పనిదినాల్లో అందిస్తామని హామీ ఇచ్చారు. దీనిపై బాధిత కుటుంబం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాలాంటి పేదవారికి ప్రభుత్వ సేవలు దూరం కాకుండా చూడాలని, సంబంధిత శాఖలపై పర్యవేక్షణ పెంచాలని కోరారు. కాగా వారు అప్లై చేసి ఎమ్మార్వో ఆఫీస్ లో ఇచ్చిన దరఖాస్తులు దొరకకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని అద్దం పట్టినట్టుగా ఉంది.

# సన్ షైన్ స్కూల్ పెగడపల్లిలో అంబరాన్ని అంటిన బోనాలు పండుగ.

## - సంప్రదాయాలతో, సంబరాలతో కళకళలాడిన స్కూల్ ప్రాంగణం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సాంప్రదాయాల పట్ల గౌరవం, భక్తి, ఉత్సాహం అన్నింటిని ఒకే వేదికపై ప్రదర్శించిన సన్‌షైన్ స్కూల్ విద్యార్థులు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి స్వయంగా బోనం సిద్ధం చేశారు, ఇది పిల్లలందరికీ ఒక కొత్త అనుభూతిని కలిగించింది. ప్రతి విద్యార్థి ఉత్సాహంగా పాల్గొని, తమలోని సాంస్కృతిక చైతన్యాన్ని వ్యక్తపరిచారు. డప్పులు, మరియు సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బోనాల పండుగ యొక్క విశిష్టతను వివరించారు. "బోనాలు అనేవి మహంకాళి అమ్మవారికి మన కృతజ్ఞతలు తెలిపే పండుగ. మన సంప్రదాయాలు, భక్తి భావనలు మన జీవితం లో మానవత్వాన్ని పెంపొందిస్తాయి," అని ఆయన అన్నారు. పిల్లల ఉత్సాహం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వారు ఈ విధంగా ముందుకు రావడం సంతోషకరమైన విషయమని చెప్పారు. పిల్లలకు ప్రేరణ కలిగిస్తూ, "మీరు ప్రతి ఒక్కరు ప్రత్యేకమైనవారు. జీవితంలో ఎదగాలంటే నిబద్ధత, పట్టుదల, మన సంప్రదాయాల పట్ల గౌరవం అవసరం," అని ఉత్సాహపరిచారు. . వారు పిల్లలకు బోనాల ప్రాముఖ్యతను వివరించడమే కాకుండా, వారితో కలిసి బోనం సిద్ధం చేయడం ద్వారా నిజమైన గురుత్వాన్ని చాటారు. ఈ విధంగా, బోనాల సంబరాలు విద్యార్థులలో భక్తి, సాంప్రదాయం, సమాజంతో అనుబంధం వంటి విలువలను బోధించాయి. ఈ అనుభవం వారిలో సమాజాంపట్ల బాధ్యతను పెంపొందించేందుకు ప్రేరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిహారిక, మమత, అంజుం, జెస్సీ, శ్రీలక్షిత, జ్యోత్స్న, సుష్మిత, అభిలాష, సుమలత, సుప్రియ, మల్లేశం నరేష్ పాల్గొన్నారు.



## వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు.

**సూర్య,ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణీనికేతన్ హై స్కూల్లో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో శనివారం ఏర్పాటుచేసిన బోనాల కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అబ్బుర పరిచాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, సునంద, రేఖ, కళ్యాణి, రేణుక, లావణ్య, మహాలక్ష్మి, జలజ, మౌనిక,రేణుక, శాంత, పద్మ, సునీత, శామీమా లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## మూటపల్లి పాఠశాలలో ముందస్తు బోనాలు

**సూర్య,రాయికల్**

మండలం లోని మూటపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తు బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవం ను ప్రారంభిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో ప్రధాన భాగం అని,దీనిని సూరటి అప్పయ్య మధ్య ప్రదేశ్ లోని ఉజ్జయిని కి బదిలీ వెళ్లినప్పుడు హైదరాబాద్ లో ప్లేగు మహమ్మారి విజ్రాంభించడంతో వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని దీనితో అప్పయ ఉజ్జయిని అమ్మవారిని ప్లేగు వ్యాధి తగ్గితే ఆలయాన్ని నిర్మిస్తానని వేడుకొని నిర్మించాడని అన్నారు. అంతే కాకుండ ఊరి అమ్మ వారు అయినా ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, పోలేరమ్మ బోనం సమర్పించి అమ్మవారి అనుగ్రహం ను పొందుతారు అని అన్నారు. అంతేకాకుండా బోనం తెలంగాణ అస్థిత్వానికి జీవనాడి అని అన్నారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేసిన సహచర ఉపాధ్యాని ఉపాధ్యాయులకు,విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుజాత, రాజకిరణ్,చందు,జాన్,అంజుమ్ బేగం, శేఖర్, సిబ్బంది లక్ష్మణ్,లక్ష్మి, ఎర్రవ్వ తదితరులు పాల్గొన్నారు,

## కొత్తపల్లిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని 1వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును జంగిల్ క్లియరెన్స్, వర్షాల వలన వరదనీరు మురికి కాలువల నుండి రోడ్ల పైకి చేరకుండా, మురికి కాలువలలో పేరుకుపోయిన సిల్టును, మట్టిని తొలగించారు. రోడ్ల పై వాహనాలకు అడ్డుగా వేసిన మొరం, ఇసుక కుప్పలను జెసిబిలతో తొలగించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి పలువురికి పరీక్షలు నిర్వహించారు. నీరు నిల్వ ఉండడం వలన దోమలు అభివృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకే ప్రమాదములు కలవని ప్రజలకు అవగాహన కల్పించారు. కాలనీ నందు మిషన్ భగీరథ నీటిలో క్లోరిన్ గాడతను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె. సమ్మయ్య, జె. శ్రీకాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, జూనియర్ అకౌంటెంట్స్ హెచ్. గోపాల్, ఎస్. రవీందర్, టి. రాజయ్య, రొంటాల సుధీర్, సానిటరి జవాన్లు టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని రామా జీపేట ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయక ఆయువ్వద గోరింటాకు సంబరాలు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు గజ్జెల నరేందర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి గోరింటాకు ఔషధంగా ఉపయోగ పడుతుందని,ఆరోగ్య సమస్యలు నివారించ బడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రమ,జ్యోతి, స్నేహలత,సుమలత,పద్మ,జమున, వానిశ్రీ,లక్ష్మీకాంతం,రమేష్, విజయ్ కుమార, కిరణ్,వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి, సిబ్బంది. శేఖర్,నర్సు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

**సూర్య జగిత్యాల**



టీజీఎస్ఆర్టిసి జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా చుక్క వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా శీలం సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా వాల్గొండ సురేష్, గౌరవ అధ్యక్షులుగా సాగి రామారావు, గిరి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులుగా ముకుంద కొమురయ్య, రాచకొండ కుమారస్వామి, వేముల మహేష్, మాదాడి రాజ రాకేష్ రావు, కొలగాని మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగిత్యాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ కలసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మంత్రి సహకారంతో రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటి %డ% పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం ముస్యాల గ్రామానికి చెందిన అవునూరి సృజన్ కి రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేసి అందచేశారు. ముస్యాల గ్రామానికి చెందిన అవునూరి సృజన్ కి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసీ మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా రియాజ్ అహ్మద్ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ, జెబిసిసిఐ మెంబర్ రియాజ్ అహ్మద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ గోశిక అశోక్, బ్రాంచ్ సెక్రటరీ మహేష్, ఫిట్ సెక్రటరీ రేవెల్లి రాజశేఖర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ రంగు అంజి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు నవీన్, హుస్సేన్, శ్రీకాంత్, సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగబోయిన రవికుమార్, షిఫ్ట్ ఇంచార్జ్ రానా, చరణ్, ట్రెజరర్ దస్తగిరి, కిరణ్, ఉప్పు, రమేష్, బీరయ్య, హెచ్ఎంఎస్ కార్యకర్తలు శంకర్, రవి, సాయి, దీపక్, శీను, సురేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సుంకె శ్రీనివాస్ దశ దినకర్మ లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొని వారి చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ధర్మూల రాజ సంపత్, మండల సోషల్ మీడియా ఇంచార్జి బర్ల కుమార్, నాయకులు కాపురబోయిన భాస్కర్, దుబ్బాక సత్య రెడ్డి, బాద్రపు ప్రశాంత్, వేగోళపు మల్లయ్య, బత్తిని ప్రశాంత్, సల్పల సదానందం, సందవేన కుమార్, బొంగరాల రవి, గుమ్మడి ప్రసాద్, మట్ట రాజు, కాట అనిల్, కొవ్వూరి సురేష్, బెజ్జాల రాజయ్య, శ్రావణ్, ధర్మూల సాయి, బర్ల శ్రీకాంత్‌పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన రామకృష్ణ విద్యార్థులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 2వ ,4వ 6వ సెమిస్టర్ ఫలితాలలో జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు సాధించాలని పల్లి ఉత్తమ ఫలితాలను సాధించి యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. బిఎస్సి విభాగంలో భోగ వైష్ణవి 9.20, జెట్టి పావని 8.74,బత్తుల శరన్ 8.70, బొండ్ల రశ్మిత 8.7, ఇషా 8.6,ఎదులాపురం శృతి 8.5, ఎర్ర ఐశ్వర్య 8.5, బీకాం విభాగంలో పల్లికొండ రాజేందర్ 8.72, సూరప్ప సరయు 8.70, పూదరి పల్లవి 8.70, మల్యాల జ్యోతి 8.69,ఉస్నా మహవీన్ 8.62, ధూమాల సరయు 8.51, సుహానా కౌసర్ 8 విభాగంలో పల్లికొండ వైష్ణవి 8.59 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాల పరంగా అన్ని సెమిస్టర్లు కలిపి 70 శాతం మంది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెల నరేష్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం సహాయక మహిళా సమాఖ్యలకు ఆదర్శం



**-రుణాల పంపిణీ.. రికవరీలో ఉత్తమ సేవలు**
**-సామాజిక రుగ్మతలు, సమస్యల పరిష్కారానికి కృషి**
**-స్వయం ఉపాధి కల్పించడంలో విశేష కృషి**
**-కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖా పతకానికి ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య ఎంపిక**
**-ఆగస్టు 15న దేశ రాజధానిలో అవార్డు స్వీకరణకు ఆహ్వానం**
**-అభినందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందిస్తూ, రికవరీ చేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నది. మహిళల ఆర్థిక అభివృద్ధికి మద్దత్తుగా నిలుస్తూ వారి ప్రగతిలో భాగమవుతున్నది. సామాజిక రుగ్మతలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అవార్డ్ కు ఎంపిక అయిన ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య పై ప్రత్యేక కథనం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలోని ఆదర్శ మండల సమాఖ్య 2004లో ఏర్పాటు అయింది. స్వయం సహాయక సభ్యులకు (ఎస్ హెచ్ జీ)లకు సేవలందిస్తోంది. ఈ మండల సమాఖ్య పరిధిలో 46 విలేజ్ ఆర్గనైజేషన్(వీఓ)లు ఉండగా, స్వయం సహాయక సంఘాలు 12,472 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఇప్పటి దాకా మొత్తం రూ. 59 కోట్ల రుణాలు పంపిణీ చేసింది. 99 శాతం రికవరీ చేశారు. దాదాపు రూ. 41,28,000 నిలువలతో మండల సమాఖ్య విజయవంతంగా కొనసాగుతున్నది.




**- ఇందిరా మహిళా శక్తి పథకం కింద..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కింద మండలంలోని ఆయా గ్రామాల్లో మొత్తం రూ. కోటి ముప్పై లక్షల విలువైన స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయించారు. గేదెల పెంపకం, క్యాంటీన్లు, కుట్టు మిషన్లు, కోడి పిల్లల పెంపకం తదితర యూనిట్లు విజయవంతంగా కొనసాగుతున్నాయి.

**- ఆర్థిక, సామాజిక సేవలు అందిస్తూ**

ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గత ఐదేళ్లకు పైగా ఎస్ హెచ్ జీ సభ్యులకు రుణాలు అందించడం వాటిని క్రమం తప్పకుండా చెల్లించేలా చూడడం సభ్యులకు బీమా కల్పించడం తదితర సేవలు అందిస్తుంది. ఎస్ హెచ్ జీ సభ్యులు వివిధ వ్యాపారాల్లో రాణించేలా నిరంతరం శిక్షణ, సలహాలు అందిస్తున్నారు. అదేవిదంగా సామాజిక బాధ్యత కింద అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, నీటి వనరుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగించవద్దని, సైబర్ మోసాలకు గురి కావద్దని, పల్స్ పోలియో, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు జీవనోపాదులు పెంచే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

**- 22 క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు (సీ.ఎల్.ఎఫ్) ఎంపిక**

దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలందిస్తున్న మండల సమాఖ్యలకు అవార్డులు అందించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమాఖ్యల పనితీరును పరిశీలించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ లో భాగంగా ఉత్తమ సేవలు అందిస్తున్న మండల సమాఖ్య లను గుర్తించి ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డు 2024 ప్రధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి దేశవ్యాప్తంగా 22 మహిళా సంఘాలను ఎంపిక చేసింది.

అవార్డులకు దేశంలోని ఆరు రీజియన్ల పరిధిలో 22 క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు (సీఎల్ ఎఫ్)లు ఎంపిక కాగా.. సదరన్ రీజియన్ కింద రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య రెండో స్థానంలో నిలిచి ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖకు లేఖ అందింది. రానున్న ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట వద్ద నిర్వహించనున్న అవార్డుల ప్రదాన ఉత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానం అందింది. ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అక్కడికి వెళ్లి అవార్డును స్వీకరించనున్నారు.

**- మహిళా సంఘాల సభ్యులకు కలెక్టర్ అభినందన.**

ఇల్లంతకుంట మండలం ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలందించి జాతీయస్థాయి అవార్డుకు ఎంపికవడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి, అలాగే మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు. దీనికి కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

**- నిరంతర ఆదాయానికి గ్యాస్ ఏజెన్సీ మంజూరు**

ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్యకు నిరంతరం ఆదాయం వచ్చేలా గ్యాస్ ఏజెన్సీ మంజూరు చేయాలని డీఆర్డీఓ శేషాద్రిని కలెక్టర్ ఆదేశించారు. గ్యాస్ ఏజెన్సీతో మండల సమాఖ్య ఆర్థికంగా మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

**- ఎస్.హెచ్.జీ రుణాలకు వడ్డీ తిరిగి చెల్లింపు**

ఈనెల 17,18 తేదీలలో వేములవాడ అర్బన్ మండలంలోని 365 ఎస్ హెచ్ జీ లకు 46.84 లక్షలు, వేములవాడ రూరల్ మండలంలోని 442 ఎస్ హెచ్ జీ లకు 58.81 లక్షలు, చందుర్తి మండలంలోని 613 ఎస్ హెచ్ జీ లకు 82.50 లక్షలు, రుద్రంగి మండలంలోని 325 ఎస్ హెచ్ జీలకు 41.61 లక్షలు, కోనరావుపేట మండ లంలోని 910 ఎస్ హెచ్ జీ లకు 113. 32 లక్షలు, మొత్తం 2655 ఎస్ హెచ్ జీ లకు 3 కోట్ల 43 లక్షల వడ్డీ చెల్లించారు. సిరిసిల్ల నియోజక᳚వర్గంలోని తంగళ్ళపల్లి మండలంలోని 926 ఎస్ హెచ్ జీ లకు 124.40 లక్షలు, గంభీరావుపేట మండల ంలోని 1004 ఎస్ హెచ్ జీ లకు 141.34 లక్షలు, ముస్తాబాద్ మండలంలోని 1018 ఎస్ హెచ్ జీ లకు 138.68 లక్షలు, వీర్నపల్లి మండలంలోని 280 ఎస్ హెచ్ జీ లకు 34.76 లక్షలు, ఎల్లారెడ్డిపేట మండల ంలోని 1022 ఎస్ హెచ్ జీ లకు 150.85 లక్షలు. మొత్తం 4250 ఎస్ హెచ్ జీ లకు 5కోట్ల 90 లక్షల వడ్డీ పంపిణీ చేశారు. బోయినపల్లి మండలంలోని 696 ఎస్ హెచ్ జీ లకు 98.90 లక్షలు, ఇల్లంతకుంట మండలంలోని 951 ఎస్ హెచ్ జీ లకు 145. 51 లక్షల వడ్డీ చెల్లించారు. జిల్లాలోని మొత్తం 8552 ఎస్ హెచ్ జీలకు 11 కోట్ల 77 లక్షల 52 వేల వడ్డీ తిరిగి పంపిణీ చేశారు.

## ఇందిరా మహిళా శక్తితో ఆదాయం

**- బండారి స్వాతి, క్యాంటీన్ నిర్వాహకురాలు, ఇల్లంతకుంట**



మాది ఇల్లంతకుంట. నాకు ఇద్దరు పిల్లలు. సంఘంలో చేరకముందు నా భర్త చేసే గీతా కార్మికుడు సంపాదనతో పిల్లల చదువు కుటుంబ పోషణ భారంగా ఉండేది. మూడేండ్ల క్రితం నా భర్త చనిపోయారు. నాకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఏదైనా వ్యాపారం ప్రారంభించాలని ఇందిరా మహిళా శక్తి కింద బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.మూడు లక్షలు రుణం తీసుకొని క్యాంటీన్ ఏర్పాటు చేసుకున్న. ఫుడ్ ఆర్డర్ పైన అవసరమైన వారికి వండి ఆదాయం పొందుతున్న. రుణ వాయిదాలు చెల్లిస్తూ పిల్లలను చదివిస్తూ సంతోషంగా ఉన్న. ఆర్థిక తోడ్పాటు అందించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులకు ధన్యవాదాలు.

## రెండు నెలల్లో 70 వేల ఆదాయం.

**- గొట్టం కవిత, సోమారంపేట.**



ఇల్లంతకుంట మండలం మాది ఇల్లంతకుంట మండలం సోమారంపేట. నేను సంఘంలో చేరక ముందు వ్యవసాయ కూలీ చేస్తూ బీడీలు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నాము. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొందుతూ కూతురు వివాహం చేసాను. నా భర్త నేను కలిసి పౌల్ట్రీ పారం కొరకు లింకేజీ శ్రీ నిధి, వీఓ నుంచి కలిపి 2.50,000 లక్షల రుణం తీసుకుని షెడ్ నిర్మించుకుని బాయిలర్ కోళ్లను పెంచాము. ఇందిరా మహిళా శక్తి కింద రూ.మూడు లక్షల రుణం తీసుకొని 2500 ఒకరోజు కోడి పిల్లలు తెచ్చి ఐదు వారాలు పెంచి మండలంలో విక్రయించడం ద్వారా రెండు నెలల్లో 70 వేల ఆదాయం పొందాము. మళ్ళీ 2500 కోడిపిల్లలను పెంచుతున్నాము. తక్కువ రోజుల్లో ఎక్కువ ఆదాయం పొందుతూ సంతోషంగా జీవిస్తున్నాము. మాకు అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సర్, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## మరింత మందికి ఉత్తమ సేవలు అందించాలి

**- సందీప్ కుమార్ ఝా, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.**



ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు ఎస్ హెచ్ జీ సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దేలా కృషి చేయాలి. మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెంది ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు నిరంతరం మహిళలకి మద్దతుగా ఉండాలి. మరింత మందికి ఉత్తమ సేవలు అందించి ఉన్నత స్థానాలకు ఎదగాలి.

# బనకచర్లపై విద్యార్థుల అవగాహన కార్యక్రమం

**- గోదావరి జలాల రక్షణకు బిఆర్ఎస్వీ ఉద్యమం**

**సూర్య కరీంనగర్**



ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, అజయ్ గౌడ్‌లు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం అక్రమంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తోందని, ఇది తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టాన్ని కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రం, ఏపీ, కాంగ్రెస్, బీజేపీ నేతలు తెలంగాణ నీటి హక్కులపై తేడా చూస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నీటి పరిరక్షణలో వైఫల్యం పాలయ్యారన్నారు. విద్యార్థులు నీటి కోసం మళ్లీ గళమెత్తాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చుక్క శ్రీనివాస్, బొంకూరి మోహన్, నాయిని అన్వేష్, బోడ ఆంజనేయులు, సముద్రాల ఓంకార్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల పాఠశాల ను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**సూర్య మంథని రూరల్**



పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి శనివారం మంథని మండలం లోని కన్నాల గ్రామంలో ఉన్నత పాఠశాల, కన్నాల ప్రాథమిక పాఠశాల, నాగారం పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రారంభించిన ఏ.ఐ తరగతులను మరియు ఎల్.ఐ.పి. మరియు ఎఫ్. ఎల్ .ఎన్ తరగతులు పరిశీలించి , విద్యార్థులు, ఉపాధ్యాలకు తగిన సూచనలు చేశారు. క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేసి ఉపాధ్యాయుల బోధన పరిశీలన, విద్యార్థుల సామర్థ్యాలను గమనించి తగిన సూచనలు చేశారు.ఎఫ్ఆర్ఎస్ విషయం, లైబ్రరీ, గేమ్స్, ఉండాలి అన్నారు. అదేవిధంగా విద్యార్థులు ప్రతి రోజూ 100 శాతం హాజరు కావాలని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా డిఈఓ తో పాటు ఎం ఈ ఓ .లక్ష్మీ,.హెచ్ఎం హరి ప్రసాద్ , డిఆర్పి రవీందర్, పిఎస్ హెచ్ఎం మధు పాల్గొన్నారు.

# కరీంనగర్ నారాయణ కళాశాలలో నవ వసంతాగమనం

## - ఆద్యంతం అంబరాన్నంటిన ఫ్రెషర్స్ డే వేడుకలు



**సూర్య కరీంనగర్**

నారాయణ జూనియర్ కళాశాల, తమ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన నూతన విద్యార్థులకు స్వాగతం పలికేందుకు కె.ఎస్.ఎల్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించింది. సరికొత్త ఆశలు, ఉత్సాహంతో కళాశాలలో అడుగుపెట్టిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇది ఒక మధురానుభూతిని పంచింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ డిఐఈఓ వి. గంగాధర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని, అధ్యాపకులు బోధించే ప్రతి విషయాన్ని శ్రద్ధగా అవగాహన చేసుకొని, మంచి నడవడికతో మెలగాలని సూచించారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే, జిల్లా ఇంటర్ ఉత్తీర్ణతలో ప్రస్తుతం ఆరవ స్థానంలో ఉందని, దీనిని మొదటి స్థానానికి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పరీక్షల్లో నారాయణ విద్యార్థులు సాధించిన రాష్ట్ర ర్యాంకులను ప్రశంసించారు. కల్చరల్ ఆక్టివిటీస్ లో కూడా పిల్లలు బాగా పర్ఫామెన్స్ ఇచ్చారని పొగిడారు. పాత రోజుల గుర్తుకొచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా, కళాశాల ఏజీఎం తిరుపతి , అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు, అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కష్టపడాలని, తద్వారా మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు హితబోధ చేశారు. కార్యక్రమంలో భాగంగా, ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులలో జేఈఈ అడ్వాన్స్‌డ్, మెయిన్స్, ఎంసెట్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని, అలాగే ప్రథమ సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఇది నూతన విద్యార్థులకు స్ఫూర్తిని నింపింది. అనంతరం, ముఖ్యఅతిథి డిఐఈఓ వి. గంగాధర్ ని శాలువాతో సత్కరించారు. చివరగా, విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఫ్రెషర్స్ డే వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి నృత్యాలు, పాటలు, నాటికలతో కె.ఎస్.ఎల్ ఫంక్షన్ హాల్ మార్మోగిపోయింది. ఈ కార్యక్రమం నూతన విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసింది. ఈ కార్యక్రమంలో డిఐఈఓ వి. గంగాధర్ , ఏజీఎం తిరుపతి , అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి , అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, స్కళాశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నారాయణ జూనియర్ కళాశాలలో సరికొత్త విద్యా సంవత్సరానికి ఘనమైన ఆరంభాన్ని సూచిస్తూ ఈ ఫ్రెషర్స్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## బదిలీ పై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణమైనప్పటికీ వెళ్లిన చోట ఎంత మంచి పేరు తెచ్చుకున్నామనేది ముఖ్యమని ఆర్జీ–3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. ఆర్జీ –3 ఏరియా జిఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న డివైపిఎం గుర్రం శ్రీహరి జైపూర్ ప్లాంట్ లోని విజిలెన్స్ డివైపిఎంగా బదిలీ అయిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఐఎన్టియుసి ఆర్జీ–3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గుర్రం శ్రీహరి అనతికాలం లోనే మన ఏరియాలో మంచి పేరు తెచ్చుకున్నారని, కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపించడం జరిగిందని తెలిపారు. అలాగే ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణమైనప్పటికీ వెళ్లిన చోట ఎంత మంచి పేరు తెచ్చుకున్నామనేది ముఖ్యమని, భవిష్యత్తులో విజిలెన్స్ డిపార్ట్మెంట్ లో కూడా తనదైన శైలిలో పనిచేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి, కంపెనీకి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ–3 ఏరియా ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ వెంకటని ్వామి, తోట రవికుమార్, జిఎం కమిటీ మెంబర్స్ మల్లిక, సెక్రటరీ లు జ్యోతి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్లో బంగారు పతకం

**సూర్య కరీంనగర్**



క్రీడల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసం తో పాటు తరగతి గదిలో ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా వారికి చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. క్రీడల యొక్క విశిష్టతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజు క్రీడల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నిర్వహించినటువంటి కరాటే ఓపెన్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి అశ్వాన్ కృష్ణ యాదవ్ మూడో తరగతి రాష్ట్రస్థాయిలో ఘనవిజయాన్ని నమోదు చేశాడని హర్షం వ్యక్తం చేశారు. బంగారు పతకంతో పాటు మొదటి స్థానాన్ని కేటాయించడం జరిగిందని వారు తెలిపారు, అపూర్వ విజయం సాధించడం పట్ల విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాకతీయ పాఠశాలలో ముందస్తు బోనాల ఉత్సవాలు

**సూర్య మంథని**

తెలంగాణ బోనాల ఉత్సవాల సందర్భంగా ముందస్తుగా కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోనమెత్తారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమెత్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఈ శోభయాత్ర సాగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ మన యొక్క తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్యత అని ఇలాంటి కార్యక్రమము మంథని పట్టణంలో నిర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేయడం జరిగిందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వానలు బాగా కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. మంథని డివిజన్లోనే ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు. అనంతరము రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పాఠశాల డైరెక్టర్లు , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లి దండ్రులు, మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**సూర్య - మానకొండూర్**



మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా విద్యార్థులు ఇళ్లలో తయారుచేసిన మట్టి కుండలో నైవేద్యాన్ని వండుకొని తలపై పెట్టుకని ఊరేగింపుగా దేవాలయాలకు వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ దుంపటి శ్రీనివాస్, కరస్పాండెంట్ దుంపటి అంజలి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అన్నారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో , రాష్ట్రంలోని ప్రాంతాలలో పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. విద్యార్థులలో ఆధ్యాత్మికత పెంపొందించేందుకు బోనాల పండుగ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులు కొనసాగించాలని సూచించారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు గీత,చందన, సువర్ణ, నర్మద, మౌనిక,కే.శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఎల్.రమణ.

**సూర్య జగిత్యాల**



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారామంజూరైన ఆర్థిక సాయం సంబంధించి న చెక్కులను కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ పలువురు లబ్ధిదారులకు అందించారు. జగిత్యాల పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన అడప ఎల్లారెడ్డి కి రూ.60,000, లు,జుంబర్తి రమేష్ 6,500, అల్లీపూర్ గ్రామానికి చెందిన దోసరపు సాయికుమార్ 9,000, బతికపెల్లి గ్రామానికి చెందిన పల్నాటి చంద్రయ్య 18,000 మంజూరైన చెక్కులను జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల, జగిత్యాల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, ఆనంద్ రావు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ వొళ్ళెం మల్లేశం, కోరుకంటి రాము,గాజుల శ్రీనివాస్,చెట్టె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి, పత్తి పంట పొలాల్లో పురుగు నివారణ చర్యలు తీసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్

**సూర్య, వేములవాడ**



వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామంలో పత్తి, వరి పొలాలను శనివారం మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు సందర్శించారు. వరి నారు మడిలో ఇనుపదాతు లోపం, కాండం తొలుచు పురుగులను గమనించడం రైతులకు సూచనలు చేశారు. ఇనుప దాత లోపానికి అన్నబేధి 1 గ్రాము / ఎకరం, కాండం తొలుచు పురుగు కి క్లోరాంత్రానిలిప్రోల్ గుళికలు 4 కేజీ / ఎకరం వేయమని సిఫారసు చేశారు. పత్తిలో రసం పీల్చు పురుగులు గమనించడం, దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాము/లీటరు నీటికి కలిపి పిచికారి చేయమని సూచించారు.



## ఎస్.ఎస్.వి పాఠశాలలో బోనాల జాతర

**సూర్య - మానకొండూర్**

శ్రీ సరస్వతీ విద్యాలయం గంగిపల్లి గ్రామములో శనివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో రంగ వల్లులు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బోనం కుండలకు పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించుకొని బోనాలు ఎత్తుకొని బోనాల పాటలు, నృత్యాలతో విద్యార్థులు అలరించారు. పోతరాజుల వేషధారణలో విద్యార్థులు చూపరులను కనువిందు చేశారు. గ్రామంలోని ఈ పోచమ్మ గుడి వద్దకు వెళ్ళి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమములో మానకొండూర్ మండల విధ్యాదికారి మిమాపురం మధుసూదనాచారి, పాఠశాల కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నందగిరి రమేష్ కుమార్ , పాఠశాల అధ్యాపక సబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## ఘనంగా చొక్కారావు జయంతి వేడుకలు

### - చిరస్మరణీయ నేతకు ఘన నివాళులు

**సూర్య కరీంనగర్**



మాజీ పార్లమెంటు సభ్యుడు, మాజీ మంత్రి జువ్వడి చొక్కారావు 102వ జయంతిని పురస్కరించుకొని డిసిసి కార్యాలయంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొని చొక్కారావు చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అదే తరుణంలో వన్ టౌన్ కూడలిలోని విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇతర నేతలు నివాళులర్పించారు. చొక్కారావు నిజాయితీ, ప్రజాప్రతిబద్ధత కొత్త తరం నాయకులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్‌కు ఆయన పేరు ఇవ్వడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారతీయ జనతా పార్టీ శనివారం జిల్లా కేంద్రంలో ఒక కీలకమైన కార్యశాలను నిర్వహించింది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ముఖ్యంగా ఎంపీటీసీ,జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకునేందుకు పటిష్టమైన ఎన్నికల వ్యూహాన్ని రూపొందించడంపై దృష్టి సారించింది.ఈ కార్యశాలకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ,పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు నేతకాని వెంకటేష్,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి,బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ గోమాస శ్రీనివాస్ వంటి పలువురు ప్రముఖ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి అనుకూల వాతావరణం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికలలో విజయం సాధించడానికి పటిష్టమైన వ్యూహాలను రూపొందించడమే ఈ కార్యశాల ప్రధాన అజెండా అని వారు స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని,ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని,ఈసారి బీజేపీని కోరుకుంటున్నారని నాయకులు అభిప్రాయంపడ్డారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎంపీటీసీ,జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవడానికి ప్రతి కార్యకర్త ఓటర్లను కదిలించాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేయాలని మరియు కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను ప్రజలకు ఎత్తి చూపాలని నాయకులు ఆదేశించారు.అల ాగే,కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజేయాలని అన్నారు.ప్రతి గ్రామాల్లోని బలమైన, నిరుపేద యువకులను రాజకీయాల్లోకి ఆహ్వానించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఒకే దేశం,ఒకే చట్టం,అవినీతి,ఉగ్రవాదుల అంతం,కాలం చెల్లిన సాయుధ పోరాటాలు ముగించాలంటే బీజేపీ అధికారంలో ఉంటేనే సాధ్య పడుతుందని నాయకులు పునరుద్ఘాటించారు. బీజేపీ క్రమశిక్షణ,దేశభక్తికి ప్రాధాన్యత ఇస్తుందని,ఎటువంటి ప్రలోభాలు లేకుండా ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేయడం తమ బాధ్యత అని వివరించారు.ప్రజల కోసం నిజంగా పనిచేసే మరియు వారి సమస్యలను పరిష్కరించే వ్యక్తులను సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పీటీసీ వంటి పదవులకు నాయకులుగా ఎంపిక చేస్తామన్నారు. జిల్లాలో ఎటువంటి వర్గాలు లేవని,కేవలం ఒకే ఐక్య భారతీయ జనతా పార్టీ సమూహం మాత్రమే ఉందన్నారు.ఈ కార్యశాల కార్యక్రమ ంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,శిలారపు పర్వతాలు,నారాయణరెడ్డి, రామగుండం అసెంబ్లీ ఇంచార్జి కందుల సంధ్యారాణి,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమవారం,జిల్లాలోని వివిధ మండలాల మండల అధ్యక్ష కార్యదర్శులు, పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వరాల నరసింగం

**సూర్య కరీంనగర్**



చొప్పదండి నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరాల నరసింగం గారిని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది.గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా గతంలో జిల్లా కాంగ్రెస్ నాయకునిగా పార్టీకి సేవ లందించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ పట్ల నా విధేయతను గుర్తించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి, నాకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పదవి ఇచ్చిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణకి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెరిపే లక్ష్యంగా పనిచేస్తానని వరాల నరసింగం తెలిపినారు.

## గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల కేంద్రంలో ఎల్లమ్మ దేవాలయం వద్ద శనివారం తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు ను అందజేశారు. ముందుగా గన్నేరువరం మండలంలోని పలు గ్రామాల గీత కార్మికులకు ట్రైనర్స్ పొన్నం వెంకటేష్ గౌడ్, వెంగలి తిర పతి గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్,బత్తిని శ్రీనివాస్ గౌడ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చారు. అనంతరం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న 55 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎక్సైజ్ ఎస్సై భారతి మాట్లాడుతూ గీతా కార్మికులకు ప్రమాదాలు నివారించడానికి ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, మండల కోశాధికారి బుర్ర రాజ్ కోటి గౌడ్,నాగుల కనకయ్య గౌడ్, బుర్ర మల్లేశం గౌడ్, బుర్రమె మల్లయ్య గౌడ్,బుర్ర లక్ష్మీరాజాం గౌడ్, బుర్ర అంజయ్య గౌడ్, బుర్ర రమణ గౌడ్, బండారి రవీందర్,బుర్ర రాము, బుర్ర రాములు, బుర్ర శ్రీనివాస్, చెక్కిళ్ల చంద్రయ్య, ఎక్సైజ్ కానిస్టేబుల్ జి.నరేష్, ఏ.కొండల్ రెడ్డి,ధనలక్ష్మి వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.



## రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలి.

**- కూనారం శాస్త్రజ్ఞులు సతీష్ చంద్ర**

**సూర్య ఎలిగేడు**



వ్యవసాయ రంగంలో రైతులు యాజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడులను సాధించాలని కూనారం పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సతీష్ చంద్ర సూచించారు. సుల్తాన్ పూర్ లో రైతులకు నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా శనివారం వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను సేకరించుకొని, మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు. సకాలంలో రసాయనిక ఎరువులు వాడుతూ అవసరమైన మేరకే పురుగుమందులు పిచికారి చేయాలని తెలిపారు. యూరియా ఎరువు బదులుగా కొంత మేర నానో యూరియా కూడా వాడి వరి పంట సాగులో ఖర్చు తగ్గించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గణేష్ రైతులు రవీందర్రావు రాచూరి తిరుమలేష్ మేదరవేణి రాజు తదితరులు పాల్గొన్నారు

## కెపిఎస్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పబ్లిక్ స్కూల్లో శనివారం పోశమ్మ తల్లికి బోనాలను ఘనంగా సమర్పించారు.ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మాయిలు సాంస్కృతిక దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పిల్లలు పోతరాజు,పెద్దపులి వేషాలలో చూపారులను ఆకట్టుకునే విధంగా డాన్స్ లతో సందడి చేశారు.పోచమ్మ అమ్మవారికి విద్యార్థులు బోనాలను సమర్పించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ జానపద సంస్కృతిని తెలిపేలా ఈ వేడుకలు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి.విద్యార్థుల మనసుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించేలా కేపీఎస్ పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు.



## జంతుశాస్త్ర పరిశోధనపై కెవికె తో డిగ్రీ కళాశాల ఒప్పందం

**సూర్య, హుజురాబాద్**



జంతు శాస్త్ర విద్యా, పరిశోధన అంశాలపై హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట కెవికె తో శనివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్తలు, కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ ఇందిరా దేవి, డాక్టర్ వకుళాభరణం స్వరూప రాణి లకు ఎంఓయు పత్రాలను అందజేశారు. ఈ ఒప్పందం ప్రకారం జంతు శాస్త్ర విద్య, ప్రయోగ, క్షేత్ర పర్యటన, పరిశోధన, శిక్షణ అంశాల్లో డిగ్రీ కళాశాల, కెవికెలు పరస్పరం సహకారం అందించుకుంటాయని వారు తెలిపారు. ఒప్పందం ప్రకారం మూడు సంవత్సరాల పాటు ఈ పరస్పర అవగాహన ఒప్పంద కార్యక్ర మాలు రెండు సంస్థల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు డాక్టర్ స్వరూప రాణి తెలిపారు. విద్యార్థులకు జంతు శాస్త్రానికి సంబంధించిన ప్రయోగాత్మక విద్యను అందించేందుకు ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని, అలాగే వారి పరిశోధనలకు తమ యొక్క సంస్థను వేదికగా ఉపయోగిం చుకోవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వెంకటేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్తలు వేణు గోపాల్, ప్రభాకర్, విజయ్, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో ముందస్తు బోనాల వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



బోనాల పండుగను పురస్కరించుకొని శనివారం హుజురాబాద్ పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు బోనాల వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలకు సంబంధించిన సాంప్రదాయ దుస్తులను ధరించి అందమైన బోనాలను తయారుచేసి తలపై ఎత్తుకొని నృత్యాలు చేస్తూ బోనాల పండుగను నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల ప్రసాదాన్ని అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ సౌమ్య, న్యూ కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ బద్దుల రాజ్ కుమార్, డైరెక్టర్లు గోపాల్, వెంగళరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పుల్యాల మల్లమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమారుడు రమేష్‌కు రూ. 2000 అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇదే గ్రామంలో అంబాల ఎల్లమ్మ అనారోగ్యం తో మరణించగా నివాళులు అర్పించి మృతురాలి కుమారులైన మొండయ్య, రాయమల్లు, సమ్మయ్య, రాజయ్య లకు 2000 రూపాయలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ వెంట బిఆర్ఎస్ రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య, మాజీ ఎంపిటిసి లక్ష్మీ-భూమయ్య, మాజీ వార్డ్ మెంబర్లు మధునయ్య, చింతల రాజయ్య, విజయ - రాజు, నాయకులు పోతుల సురేష్, బొంగోని ఎల్లయ్య, ఉయ్యాల రాజు, కాటుకొజ్వల సంపత్, ఎలబాక సతీష్, అంబాల రవీందర్, కుమార్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆగస్టు 25 నుంచి గ్రూప్స్, ఆర్ఆర్బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు పెద్దపల్లి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి తెలిపారు.150 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కోచింగ్ లో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.1000 స్టైఫండ్ అందచేయనున్నట్టు తెలిపారు. అర్హులైన పెద్దపల్లి జిల్లాకు చెందిన నిరుద్యోగభ్యర్థులు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.in లో ఆగస్ట్ 11 వరకు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. డిగ్రీ పరీక్ష లో అత్యధిక శాతం మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విదానం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 0878-2268686 ను సంప్రదించాలని సూచించారు.

# జమ్మికుంటలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**- పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య జమ్మికుంట**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంటలో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌక ర్యాలైక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్ల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ దామెర సుధాకర్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, కోరే రవిందర్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, బుచ్చు శివకుమార్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, స్వరూప, నిరుపరాణి, కసుమల్ల లక్ష్మి, దొంతరవేన రమేష్ యాదవ్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, పొనగంటి రవి, కురిమిల్ల అశోక్, ఎనమండ్ల రామస్వామి, ఆకుల పోచయ్య, బోనగిరి ప్రణీత్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్‌లో బోనాల పండుగ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్, కరీంనగర్ లో విద్యార్థుల కోసం "నో బ్యాగ్ డే" నిర్వహించబడింది. పాఠశాలలో చక్కటి కార్యక్రమాలతో విద్యార్థులకు బోధనతో పాటు సృజనాత్మకతను పెంపొందించేలా పలు చక్కటి వినోదభరిత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మధ్యాహ్నం సమయంలో తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలు జోష్‌గా, సాంస్కృతిక రీతిలో జరుపుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ వేషభూషలతో పాల్గొని పండుగ శోభను రెట్టింపు చేశారు. కార్యక్రమంలో అప్పిడి వకులాదేవి, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆషాడ మాస బోనాల పండుగ ఉత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.హన్మంత రావు అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేశాలు, పోతురాజుల వేషాలు ధరించి డప్పు చప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబరాన్నంటింది. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ప్రేక్షకులని మంత్ర ముగ్ధులను చేశాయి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంతరావు ఆషాడమాస బోనాల చరిత్ర మరియు విశిష్టత ను గురించి విద్యార్థులకు చక్కగా తెలియజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మన సంస్కృతిని నేర్చుకుని ముందుకు తీసుకువెళ్ళే విధానం పట్ల ఆనందం వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు,ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు పాఠశాల చైర్మన్ డా. ఇను గంటి ప్రసాదరావు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు రశ్మిత, వినోదరావు, టి.యస్.వి. రమణ, వి. యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, సాంస్కృతిక సమన్వయకర్త సుప్పు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి హైస్కూల్లో ముందస్తు బోనాల ఉత్సవం

**సూర్య జమ్మికుంట**




కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ముందస్తు బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుల సహకార ముతో బోనాలను వండి పక్కనే ఉన్న అమ్మవారి ఆలయంలో బోనాల నివే దనము చేశారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం మొదటి సారని, చాలా సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులు తెలిపారు. అనంతరం పాఠ శాల ఆవరణములో జరిగిన సంబరాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొని తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే పాటలతో కోలాటం కార్య క్రమం నిర్వహించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ సంస్కృతిని తెలుసుకోవ డానికి ఇటువంటి పండుగలు ఎంతో దోహదం చేస్తాయని పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు జరీనా అంజుమ్ విద్యార్థులకు వివరించారు. మధ్యా హ్న భోజనములో ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ మిఠాయిలను అందిం చారు. అనంతరము మెహందీ సెలబ్రేషన్ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణములో నిర్వహించగా విద్యార్థినీలు ఆ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతియేట ఆషాఢ మాసములో తెలుగింటి ఆడపడుచులందరు గోరింటాకు పెట్టుకోడం ఆనవాయితీగా వస్తుందని ఈ కాలములో వర్షాలు బాగా కురువడం వలన స్త్రీల కాళ్ళల్లో రోగకారక క్రిములు చేరి అనారో గ్యాన్ని కలిగిస్తాయని అటివంటి క్రిములు దరిచేరకుండా గోరింట పనిచేస్తుం దని, అంటే ఇందులో ఆరోగ్య సూత్రాలు కూడా దాగి ఉన్నాయని ఉపాధ్యా యులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు రాజేందర్, రమేష్,సంతోష్ కుమార్, అవినాష్,స్రవంతి,రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా పర్సనల్ విభాగం డిప్యూటీ పర్సనల్ మేనేజర్‌గా విధులు నిర్వహి స్తూ, జైపూర్ ఎస్.టి.పి.పి.విజిలెన్స్ విభాగానికి బదిలీపై వెళ్తున్న గుర్రం శ్రీహరిని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు శనివారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకితభావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- డిపిఓ వీర బుచ్చయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పంచాయతీ కార్యదర్శులు గ్రామా ల్లో పరిసరాలపరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ వీర బుచ్చయ్య సూచించారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెగ్యులర్ శానిటేషన్ నిర్వహించాలని బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్, పాగింగ్ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా విజిబుల్ క్లీనింగ్ ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా సిటిజన్ సర్వీస్ మరియు హౌస్ ట్రేడ్ లైసెన్స్ ఎప్ప టికప్పుడు క్లియర్ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పూర్ణచంద్రరావు, ఎంపీఓ ఆరిఫ్, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసి స్టెంట్ రంగు రవి, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు కౌన్సిలింగ్

**- కరువైన స్పందన...?**

**సూర్య సెంటినరీ కాలనీ**



జేఎన్టీయూ హైదరాబాద్‌తో సింగరేణి యాజమాన్యం చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతి ఏటా సింగరేణి ఉద్యోగు లకు పిల్లలకు ప్రతి బ్రాంచ్ లో పది శాతం సీట్లు కేటా యించారు. ఇట్టి సీట్ల భర్తీకై శనివారం సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ కళాశాల ఆవరణలో జరిగిన కౌన్సిలింగ్ కు స్పందన కరువైంది. అధికారుల పిల్లలకు 18 సీట్లు, కార్మి కుల పిల్లలకు 18 సీట్లు ఉండగా కేవలం 28 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు 7 గురు, కార్మికుల పిల్లలు 21 మంది దరఖాస్తులు సమర్పించారు. కౌన్సిలింగ్ కు అధికారుల్లో ఒకరు, కార్మికుల పిల్లల్లో 10 మంది మాత్రమే హాజరై 9 సీట్లు ఎంచుకున్నారు. సివిఎం (ఎఐఎంఎల్)లో 5 గురు, సివిఎస్ఇ లో ఇద్దరు, ఇఇఇ, మైనింగ్‌లో ఒక్కొక్కరు జాయిన్ అయ్యారు. ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కౌన్సి లింగ్‌లో హెచ్ఆర్ డి జిఎం వెంకటేశ్వరరెడ్డి, ఆర్జీ3 ఎస్వోటు జిఎం రామ్మోహన్, డిజిఎంలు సుదర్శన్(పర్సనల్), జాకీర్ (హెచ్ఎస్టి), యూని వర్సిటీ అడ్మిషన్స్ సూపరింటెండ్ రామకృష్ణ పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా యాట నరేష్ ముదిరాజ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్ర కమిటీ ఆమోదం పొందిన నూతన బిజెపి మండల కమిటీలో కునారం గ్రామానికి చెందిన యాట నరేష్‌ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్‌కు జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి కి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్‌కు శక్తి కేంద్రం ఇంచార్జ్ దుమ్మని అశోక్‌కు తన నియామకానికి సహకరించిన బిజెపి నాయకులందరికీ నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధించడానికి శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జీరో ఆక్సిడెంట్ లక్ష్యానికి ప్రజల భాగస్వామ్యం అవసరం

**- కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం. రమేశ్‌బాబు**

**సూర్య కరీంనగర్ టౌన్**



విద్యుత్ ప్రమాదాల నివారణలో భాగంగా, ప్రజలు, ముఖ్యంగా రైతులు తమ పరిధిలో ప్రమాదకరంగా ఉన్న వదులుగా ఉన్న తీగలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, రోడ్డుపై లైన్ క్రాసింగ్‌లు వంటివి గమనిస్తే వెంటనే సంబంధిత సెక్షన్ ఆఫీసర్ లేదా లైన్ మెన్‌కు సమాచారం ఇవ్వాలని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం. రమేశ్‌బాబు సూచించారు. జీరో ఆక్సి డెంట్ లక్ష్యానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని, ఎలాంటి సమస్యలైనా TGNPDCL టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు. విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, తడిగా ఉన్న స్తంభాలు, తెగిన తీగలు ముట్టుకోరాదని హెచ్చరించారు. నాణ్యమైన ఇంటి వైరింగ్, మోటార్ స్టార్టర్ల వద్ద ఎర్తింగ్ తప్పనిసరిగా పాటించాలన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల సందర్శన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలను శనివారం హుజురాబాద్ ఏడిఏ జి. సునీత వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ రైతులు ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న, పొగాకు, మిర్చి వంటి పంటలపై ఆధారపడుతున్నారని, అయితే ఇటీవలి కాలంలో వాతావరణ మార్పులు, మార్కెట్ అసమానతలు, నీటి లభ్యతలో తేడాలు వంటి అంశాలు రైతులను ఆర్థిక అస్థిరత వైపు నడిపిస్తున్నాయని అన్నారు. డిమాండ్ కు సరిపడా ఉత్పత్తి ఆయిల్ ఫామ్ లేకపోవడంతో ప్రభుత్వం ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ తో మూడు ఏండ్లు పూర్తి అయిన తర్వాత నాలగవ ఏడాది (3 -4 టన్నులు) నుండి దిగుబడి మొదలవుతుందని, ఐదవ ఏడాది 5-6 టన్నులు, ఆరవ ఏడాది 10-12 టన్నులు నుండి పూర్తి స్థాయిలో దిగుబడి లభిస్తుందని తెలిపారు. ఇది 30 నుండి 35 ఏండ్ల పాటు కొనసాగుతుందని అన్నారు. టన్ను సరాసరి ధర రూ. 15000 గా తీసుకుంటే, ఖర్చులు పోను రైతుకు ఒక ఎకరాకు రూ. 1,00,000 వరకు లాభం వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఆరవ ఏడాది నుండి కోకో, వక్క, జాజికాయ, పొద మిరియాలు లాంటి అంతర పంటలను వేసుకోవచ్చని, దీని వల్ల రైతులకు అదనపు ఆదాయం ఎకరాకు 4 లక్షలు రూపాయలు వస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగుపై ఆసక్తిగల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ భూమి రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ బి. మంజువాణి, ఏఈఓ నిఖిల్, ఫీల్డ్ ఆఫీసర్ వేణు పాల్గొన్నారు.

# పాఠశాలలో బోనాల వేడుకలు...

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ సాంప్రదాయాలను విద్యార్థులకు తెలవాలని ఉద్దేశంతో పాఠశాలలో బోనాల వేడుకలు నిర్వహించామని పెగడపల్లి సరస్వతి విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ సబ్బని ప్రసాద్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యాలయంలో ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా ముందస్తుగా పాఠశాలలో బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాల వేడుకల్లో




పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనం కుండలను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోనాలు ఎత్తుకొని విద్యార్థుల పోతురాజు విన్యాసులతో డప్పు చప్పులతో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సబ్బని ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ అన్నారు. పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి బోనాల పండుగ విశిష్టత తెలియజేయడానికి మా పాఠశాలలో బోనాల వేడుకలు నిర్వహించారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సబ్బని ప్రసాద్ ఉపాధ్యాయులు అజయ్, మల్లేశ్వరి,భాగ్యలక్ష్మి, ప్రకాష్, సుమలత, సమత విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## మినీ లైబ్రరీ ఏర్పాటు చేయాలని వినతి

**సూర్య కరీంనగర్ టౌన్**

కృషి యూత్ అసోసియేషన్ తరపున కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్‌కి కృషి యూత్ ప్రతినిధి బండారి చంద్రయ్య వినతి పత్రం ఇచ్చినారు. కొత్తపల్లి మండలంలోని రేకుర్తిలో గాని మండలంలో ఎక్కడైనా గాని మినీ లైబ్రరీ ఏర్పాటు చేయాలని నిరుద్యోగులు, విద్యార్థులకు, ప్రజలకు ఈ మినీ లైబ్రరీ పుస్తకాలు దినపత్రికలు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు రేకుర్తికి, మల్కాపూర్, లక్షింపూర్, చింతకుంట, కొత్తపల్లి, కొక్కరకుంట, ఓన్నారం, హరిహరనగర్, సూర్యనగర్, సాలే నగర్, విద్యానగర్,శాతవాహన దగ్గర్లోని ఉన్న నిరుద్యోగులకు, చుట్టూ ఉండే వారికి ప్రాంతీయంగా ఉండడం వలన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు .చైర్మన్ స్పందిస్తూ తప్పకుండా మినీ లైబ్రరీ కొత్తపెల్లి మండలంలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినారు.

## పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

**సూర్య వీర్నపల్లి**



పి.ఎం. శ్రీ ఎంపీపీ ఎస్, వీర్నపల్లి పాఠశాలలో బోనాల పండుగను ఉత్సాహంగా శనివారం నిర్వహించారు. సంప్రదాయ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలతో కళకళలాడే వాతావరణాన్ని సృష్టించారు. విద్యార్థులు ఆట పాటలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం. ఉదయలక్ష్మి మాట్లాడుతూ..మన పౌరాణిక సంప్రదాయాలను చిన్నతనం నుండే పరిచయం చేయడం అనేది విద్యా భాగంగా భావిస్తున్నాం అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు. లావణ్య, రజిత, ప్రవీణ్, మౌనిక, మనోజ్, గంగాశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరి...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కోళ్ల మద్ది గ్రామానికి చెందిన వేముల శ్రీధర్ తన ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనం(పల్సర్) శుక్రవారం రాత్రి చోరీకి గురైంది. ఉదయం లేచి చూసేసరికి తన ద్విచక్ర వాహనం కనిపించడం లేదని శనివారం బాధితుడు శ్రీధర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## హైర్ బస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**2సూర్య జగిత్యాల**



టీజీఎస్ఆర్టిసి జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన హైర్ బస్ యజమానుల సంఘం ఎన్నికల్లో జగిత్యాల డిపో అధ్యక్షులుగా మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా చుక్క వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా శీలం సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా వాల్గొండ సురేష్, గౌరవ అధ్యక్షులుగా సాగి రామారావు, గిరి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులుగా ముకుంద కొమురయ్య, రాచకొండ కుమారస్వామి, వేముల మహేష్, మాదాడి రాజ రాకేష్ రావు, కొలగాని మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగిత్యాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ కలసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పత్తి వరి పంటల లో క్షేత్ర ప్రదర్శన

**సూర్య బోయినపల్లి**



జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం స్తంభంపల్లిలో పత్తి, వరి పంటలలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించరు. పత్తి పంటలో తెల్ల దోమ మరియు పెనుబంక గుర్తించడమైంది అదే విధంగా చెరకులో ఎర్ర కుళ్ళుతెగులు గుర్తించడం జరిగింది. పత్తిలో తెల్ల దోమ, పేను బంక నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 ml/లీటరు నీటిని కలిపి పిచికారి చేయాల శాస్త్రవే త్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. హరికృష్ణ కోఆర్డినేటర్ సేద్య విభాగం, శాస్త్రవేత్త, డాక్టర్ ఎం రాజేంద్రప్ర సాద్, సస్యరక్షణ విభాగం, శాస్త్రవేత్త, మాజీ జెడ్పిటిసి పి.లక్ష్మీపతి, రైతు సోదరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరమర్శా

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గంగాడి రాజిరెడ్డి అత్తమ్మ కర్ణకంటి కమలమ్మ గత వారం రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామస్తులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్ శనివారం నర్సింగాపూర్ కు వెళ్లి గంగాడి రాజిరెడ్డిని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలిపారు.

## పదో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్‌లో ఉపాధి కల్పించాలని హిమ్మత్ నగర్ గ్రామస్థులు 10వ రోజుల నుండి రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు. కాగా తమ కొడుకులకు తమ పిల్లలకు ఉపాధి కల్పించాలని శనివారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తమ కుటుంబాలను తమ గ్రామాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభివృద్ధి చూసి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి, నీతి నిజాయితీతో కూడిన పరిపాలనకు ఆకర్షితులై బోయినిపల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కట్ట గోవర్ధన్ గౌడ్, మానువాడ గ్రామానికి చెందిన దాదాపు 20 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## లేబర్ కార్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు భరోసా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అసంఘటిత రంగంలోని భవన నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ అందించే లేబర్ కార్డు అన్ని రకాల భరోసా కల్పిస్తుందని సహాయ కార్మిక శాఖ అధికారి హేమలత అన్నారు. భవన రంగనిర్మాణ కార్మికుల చట్టం కింద పనులు చేసుకునే కార్మికులు లేబర్ కార్డు పొందుట కు సంబంధిత పత్రాలు జత చేసి మీసేవ ద్వారా నిర్నిత రుసుము రూ.110 చెల్లించి ఆ దరఖాస్తులను కార్మిక శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందించబడుతున్న ప్రసూతి, వివాహ, కార్మికుని దహన సంస్కారాల కోసం అందించే ఆర్థిక సహాయం కోసం కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని కోరారు. సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని నేరుగా కార్యాలయం నందు సంప్రదించాలని సహాయ కార్మిక శాఖ అధికారి హేమలత సూచించారు.

## ఎస్.బి.ఐ.జీవిత భీమా చెక్కు పంపిణీ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన రాసర్ల రాజవ్వ అనే వ్యక్తి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వారు ఎస్.బి.ఐ.లైఫ్ ఇన్సూరెన్సులో సరల్ స్వధన్ ప్లస్ పాలసీని రూ.5 వేయిల ప్రీమియంతో తీసుకున్నారు. కేవలం రెండు ప్రీమియంలు చెల్లించి రాజవ్వ మృతిచెందగా,అతని కుమారుడు రాసర్ల తిరుపతి కి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.1లక్ష భీమా చెక్కును సీనియర్ టెరిటరీ మేనేజర్ పల్లికొండ రాజేందర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ మూల అనిల్,అడ్వైసర్స్ కోడిపెల్లి స్వప్న-రవి,శ్రీనివాస్ రావు,నరేష్,తిరుపతి, బోర్నపెల్లి మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.